నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31.4°
కనిష్ఠం 14.9°

నిజామాబాద్

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntnizamabad.com పేజీలు : 20





ఢిల్లీలో కేంద్ర మంత్రి సురేశ్‌ప్రభును కలిసిన ఎంపీ కవిత

3



పసుపు రైతుల అభ్యున్నతికి ఫలిస్తున్న ప్రయత్నాలు

- పసుపు పార్కుకు రూ.20 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్
- మంజూరు చేసిన కేంద్రప్రభుత్వం
- స్పెషల్ టర్మరిక్ సెల్ ఏర్పాటు
- ఎంపీ కవితకు తెలియజేసిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేశ్ ప్రభు
- ఢిల్లీలో మంత్రిని కలిసిన ఎంపీ కవిత
- పసుపు రైతుల సంక్షేమానికి కీలక ముందడుగు
- ఫిబ్రవరి 3న స్పైసెస్ బోర్డు బృందం రాక

పసుపు రైతుల అభ్యున్నతికి ఎంపీ కల్వకుంట్ల కవిత చేస్తున్న ప్రయత్నాలు ఒక్కోటిగా ఫలిస్తున్నాయి. పసుపు పార్కుకు మ్యాచింగ్ గ్రాంటుగా రూ.20 కోట్లు అందించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఢిల్లీలో బుధవారం కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేశ్‌ప్రభును ఎంపీ కల్వకుంట్ల కవిత కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు , పసుపు స్పైసెస్ పార్కు ఏర్పాటు చేయాలని మొదటి నుంచి ఎంపీ కవిత కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో మ్యాచింగ్ గ్రాంట్ మంజూరు కావడం, పసుపునకు మంచి ధర వచ్చేలా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖతో సంప్రదించి సంయుక్తంగా కార్యాచరణ రూపొందిస్తామని, పసుపు ప్రాసెస్ చేసే బ్రాయిలర్లను అందజేసేందుకు నాబార్డును ఆదేశిస్తామని ఎంపీకి మంత్రి సురేశ్‌ప్రభు హామీ ఇవ్వడం మన రైతాంగానికి మేలు చేయనుంది. ఫిబ్రవరి 3న స్పైస్ బోర్డు చైర్మన్, అధికారుల బృందం రానున్నది. స్పెషల్ టర్మరిక్ సెల్‌ను ఫిబ్రవరిలో కేంద్ర మంత్రి ప్రారంభిస్తారు. దీంతో నూతన వంగడాలు అందుబాటులోకి వస్తాయి

-కమ్మర్‌పల్లి,నమస్తే తెలంగాణ

రైతులు @ 3,18,940

- వ్యవసాయ భూమి @ 5,75,589 ఎకరాలు
- రికార్డుల ప్రక్షాళనలో తేలిన లెక్క
- ప్రభుత్వానికి చేరిన నివేదిక

వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం రైతునే రాజును చేసే విధంగా వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. ఈ క్రమంలో దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఎకరాకు రూ.4వేల చొప్పున రెండు పంటలకు 8వేల రూపాయలను అందించే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టనుంది. దీనిని ఈ ఏడాది మే నుంచి అమలు చేయనుంది. దశాబ్దాలుగా లెక్కా పత్రం లేకుండా ఉన్న భూ రికార్డుల ప్రక్షాళనను ప్రభుత్వం విజయవంతంగా పూర్తిచేసింది. ఆన్‌లైన్‌లో వివరాలను పొందు పరుస్తున్నది. జిల్లాలో 3,18,940 మంది రైతులు ఉండగా, 5,75,589 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు సర్వేలో గుర్తించారు.


-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి

వివరాలు 20లో..

జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయండి

3

- కేంద్రమంత్రికి ఎంపీ కల్వకుంట్ల కవిత వినతి
- ప్రత్యేక బృందాన్ని పంపాలని విజ్ఞప్తి



ఐదు నెలల్లో తనదైన ముద్ర

10

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా రవీందర్‌రెడ్డి సక్సెస్
- కీలక పథకాలు, కార్యక్రమాల అమలు తీరుపై ప్రశంసలు
- ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహణ

జాయింట్ కలెక్టర్‌గా జిల్లాలో మూడేళ్ల పాటు తనదైన శైలిలో సేవలందించి ఉన్నతాధికారుల మెప్పు పొందిన రవీందర్‌రెడ్డి.. ఇన్‌చార్జి కల్టెకర్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. జేసీగా పదవీ కాలం పూర్తయినప్పటికీ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి మరో రెండేళ్ల కాలపరిమితి పొడిగించింది. కలెక్టర్ యోగితారాణా బదిలీ తర్వాత గతేడాది ఆగస్టులో ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు (ఫుల్ అడిషనల్ చార్జ్) తీసుకున్న ఆయన.. జిల్లా పరిపాలనపై తనదైన ముద్రను వేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, పథకాలపై ప్రత్యేక దృష్టిపెట్టి పకడ్బందీగా అమలు చేసి విజయవంతమయ్యారు. ఈ ఐదు నెలల కాలంలో పలు కార్యక్రమాలు, పథకాల అమలులో జిల్లాను రాష్ట్రంలో నంబర్‌వన్ స్థానంలో నిలిపి ప్రశంసలు అందుకున్నారు. తాజాగా జరిగిన ఐఏఎస్‌ల బదిలీల్లో జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ఎంఆర్‌ఎం రావు గురువారం బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. రవీందర్‌రెడ్డి తిరిగి జేసీగా కొనసాగుతారు.

-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

రెంజల్ : మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయ విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎడపల్లి మండలం బాపు నగర్ గ్రామానికి చెందిన అగడయ్య, పుష్ప దంపతుల రెండో సంతానం ఆర్.శ్వేత రెంజల్ కస్తూర్బా విద్యాలయంలో ఏడో తరగతి చదువుతోంది. రెండు రోజులుగా తల్లి గుర్తుకు వస్తుందని, ఇంటికి వెళ్లానని పాఠశాల ఉపాధ్యాయురాలు వద్ద మారాం చేసింది. ఇంటికి వెళ్లడానికి ఉపాధ్యాయురాలు నిరాకరించడంతో మనస్తాపం చెందిన శ్వేత, ఎవరికీ అనుమానం రాకుండా పాఠశాల భవనం వెనుక వైపు నుంచి దూకేందుకు సెల్ఫ్ వద్ద నిరీక్షించింది.ఈ విషయాన్ని గమనించిన ఉపాధ్యాయురాలు శ్వేతను వద్దని వారించింది. ససేమిరా అంటూ శ్వేత భవనంపై నుంచి కిందకు దూకింది. దీంతో బలమైన గాయాలయ్యాయి. విద్యార్థిని ఆత్మహత్య విషయం బయటకు పొక్కకుండా ఉపాధ్యాయురాలు జాగ్రత్త పడ్డారు. విద్యార్థినిని వైద్యం కోసం 108 అంబులెన్సులో తరలించే సమయంలో పోలీసులకు సమాచారం అందింది. విద్యార్థిని రెంజల్ పీహెచ్‌సీకి తరలించగా.. అక్కడే ఉన్న జిల్లా వైద్యాధికారి వెంకట్ 108 అంబులెన్సులో విద్యార్థిని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. శ్వేత పెద్ద అక్క రమాదేవి ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. బోధన్ రూరల్ సీఐ గోవర్ధనగిరి, రెంజల్ తహసీల్దార్ రేణుకా చౌహాన్,ఎడపల్లి ఎస్సై చామంతుల టాటాబాబు విద్యాలయానికి చేరుకుని విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను శ్వేత అక్క రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని బోధన్ రూరల్ సీఐ గోవర్ధనగిరి తెలిపారు. ఆత్మహత్యా యత్నానికి గల కారణాలపై పంచనామా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అమ్మను చూసేందుకు ఇంటి వెళ్లేందుకు అనుమతి ఇవ్వక పోవడంతోనే ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తమ విచారణలో తేలిందన్నారు. విద్యార్థిని కుడి కాలు విరిగిందన్నారు.



రెంజల్ పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శ్వేత



శ్వేత

ఉరి వేసుకుని కాంట్రాక్ట్ ఆపరేటర్ ఆత్మహత్య

నిజాంసాగర్, నమస్తే తెలంగాణ : మండలంలో అచ్చంపేట్ గ్రామం లో విధులపై కలత చెంది ట్రాన్స్‌కో కాంట్రాక్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బోయిని మహేందర్(43) ఇంట్లో ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఇన్‌చార్జి ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని ఆయన ఏఎస్సై గాంధీగౌడ్‌తో పరిశీలించారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేందర్ నాలుగు సంవత్సరాల నుంచి వర్ని మండలంలోని కోనాపూర్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 2వ తేదీన ఆ మండల కేంద్రంలో అధికారులు సమావేశం నిర్వహించి 24 గంటలు విద్యుత్తు అమలులోకి వచ్చిన సందర్భంగా అందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఒత్తిడి భరించలేక మహేందర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన పేర్కొన్నారు. పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బాన్స్‌వాడ దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడికి భార్య, ఒక కూతురు ఉన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కడుపు నొప్పి భరించలేక..

మాచారెడ్డి : కడుపు నొప్పి భరించలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గెమ్మ తండాలో బుధవారం చోటు చేసుకుంది.ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం గెమ్మ తండాకు చెందిన భూక్య హారిక(15) గత కొద్ది రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడుతోందని, ఎన్ని మందులు వాడినా తగ్గక పోవడంతో తీవ్ర మనస్తాపం చెంది బోర్ బావి దగ్గర ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని తండ్రి బల్‌రాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

యువతి ఆత్మహత్యాయత్నం

ఎడపల్లి : మండల కేంద్రంలో సమత అనే యువతి మంగళవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమత కుటుంబ సభ్యులకు సమతకు మధ్యన ఆర్థిక లావాదేవీల విషయమై వాదోపవాదాలు జరుగగా క్షణికావేశంలో సమత ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. ఇది గమనించిన కుటుంబసభ్యులు సమతను నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమత ప్రస్తుతం కాలిన గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతోంది.

ప్రమాదవశాత్తు కారుబోల్తా

ఇందల్వాయి : మండల పరిధిలోని గన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎత్తు తండా వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం ప్రమాదవశాత్తు కారు బోల్తా పడింది. బోధన్‌కు చెందిన నర్సారాజ్ సొంత పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్తుండగా ఒక్కసారిగా కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. దీంతో కారు నడుపుతున్న నర్సారాజ్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా కుటుంబీకులు వచ్చి గాయాలపాలైన నర్సారాజ్ వేరే కారులో దవాఖానకు తరలించారు. కారు మాత్రం పూర్తిగా ధ్వంసమైంది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న ఇంటిపై దాడి

రాజంపేట్ : మండలంలోని ఆరెపల్లి తండాలో ఓ వ్యక్తి ఏకంగా ఇంటి వద్దనే గంజాయి మొక్కను పెంచుతున్నాడనే సమాచారం మేరకు అధికారులు దాడి చేసి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకోగా వ్యక్తి పరారీలో ఉన్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. తహసీల్దార్ జగదీశ్వర్‌రెడ్డి రాజంపేట్ ఎస్సై రవిగౌడ్‌లు తెలిపిన వివరాల ప్రకారం ఆరెపల్లి తండాకు చెందిన కేతావత్ రాంచందర్ తాను నివాసం ఉంటున్న పూరి గుడిసె వద్ద గంజాయి మొక్కను పెంచుతున్నాడనే సమాచారం మేరకు బుధవారం ఆయన ఇంటిపై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాంచందర్ ఇంటి నుంచి తప్పించుకుని పారిపోయాడని అన్నారు. కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణ శివారులో బుధవారం తెల్లవారు జామున నిర్వహించిన వాహనాల తనిఖీలో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన రెండు వాహనాలు తనిఖీ చేయగా అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు తేలింది. దీంతో సదరు రెండు వాహనాలను, మరో నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం శక్కర్‌నగర్ ప్రాంతంలో రెండు వాహనాలను తనిఖీ చే యడంతో సుమారు 58 క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్నట్లు తేలింది. దీంతో సదరు వాహనాల విషయం లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శశిభూషణ్, వసంతల సమక్షంలో పంచనామా నిర్వహించారు. ఈ వాహనాల్లో ఉన్న బియ్యాన్ని మహారాష్ట్రలోని బిలోలికి తరలిస్తున్నట్లు పట్టణ ఎస్‌హెచ్‌వో జి.వెంకటేశ్వర్లు వెల్లడించారు. కాగా వాహనాల డ్రైవర్లు, అందులో ఉన్న ఎస్.కె.సాజీద్, ఎస్‌కె.ముస్తాక్, సోమమోహన్, జాఫర్‌ను అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. కాగా ఈ వాహనాల్లో ఒకటి నిజామాబాద్ నుంచి మరో వాహనం హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు సదరు వ్యక్తులు పోలీసుల ఎదుట వెల్లడించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు.

అక్రమంగా బియ్యం తరలింపులో సమగ్ర విచారణ..

బోధన్ పట్టణం మీదుగా అక్రమంగా తరలిస్తున్న బియ్యం విషయంలో పట్టణ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు సమగ్ర విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ బియ్యం మహారాష్ట్రకు కాకుండా మిల్లింగ్ కోసం తరలిస్తున్నారనే అనుమానంతో విచారణ కొనసాగిస్తున్నారు.

మరో వాహనంలో ఉన్న బియ్యాన్ని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ భర్తతో కలిసి వెంట నిజామాబాద్ తెస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సుమారు 25 క్వింటాల్ల బియ్యం ఆమె ఇంటినుంచే తేవడం, సదరు జంటను సైతం అదుపులోకి తీసుకుని విచారించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. అయితే ఈ అక్రమ రవాణా విషయా లు కేవలం నమ్మదగిన సమాచారం మేరకు బయటపడుతున్నాయి. గతంలో ఈ రవాణాలు ఎందుకు బయట పడడం లేదనే అనుమానం వ్యక్తం అవుతోం ది. ప్రతి నిత్యం కొనసాగుతున్న అక్రమరవాణాలు అరికట్టేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయి.



బోధన్‌లో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు



మాట్లాడుతున్న ఎస్సై వినయ్‌కుమార్

రామారెడ్డి : ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామారెడ్డి ఎస్సై వినయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెడ్డిపేట్ గ్రామానికి చెందిన గడీల భైరయ్య అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడని అన్నారు. మంగళవారం రామారెడ్డికి చెందిన విజయ్ అనే వ్యక్తి నుంచి ఉద్యోగం ఇప్పిస్తామని రూ.25 వేలు తీసుకున్నాడని చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. భైరయ్యపై భిక్కనూర్, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్ పోలీస్ స్టేషన్లలో ఇంతకు ముందే కేసులు ఉన్నాయని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్మూర్‌లో యువతి అదృశ్యం

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : ఆర్మూర్ పట్టణంలోని రంగాచారినగర్‌కు చెందిన ఎండీ.హసీనా అనే యువతి అదృశ్యమైనట్లు ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సీతారాం బుధవారం తెలిపారు. రంగాచారినగర్‌లో నివసించే ఎండీ.వహినొద్దీన్ పెద్దకూతురు మరణించడంతో ఆమె కూతురు ఎండీ. హసీనా ఆయన వద్ద ఉండేదన్నారు. డిసెంబర్ 31న ఇంటి నుంచి వెళ్లిన ఆమె ఇంటికి తిరిగిరాలేదు. బంధువుల, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. వహినొద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.



ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ఎడ్ల బండ్ల పట్టివేత

శక్కర్‌నగర్ : బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలోని వాగునుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఎడ్ల బండ్లను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. స్థానిక వీఆర్వో రవి ఎడ్లబండ్లను పట్టుకుని బోధన్‌లోని తహసీల్ కార్యాలయానికి తరలించారు. కాగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు చేపడుతున్నామని తహసీల్దార్ నందాల గంగాధర్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని మందర్న గ్రామ శివారులో బుధవారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై అశోక్‌రెడ్డి తెలిపారు. ఈయన తెలిపిన వివరాల ప్రకారం మందర్న గ్రామ శివారులోని మంజీర నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైన ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

రెంజల్ : మండల కేంద్రం నుంచి మంగళవారం రాత్రి అనుమతి లేకుండా ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని, సీజ్ చేసినట్లు బోధన్ రూరల్ సీఐ గోవర్ధనగిరి బుధవారం తెలిపారు. నీలా వాగు నుంచి రాత్రుల్లో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల సహాయంతో పదుల సంఖ్యలో తాడ్‌బిలోలి మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి, పట్టుకున్నట్లు తెలిపారు. నీలా చౌరస్తా వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పెట్రోలింగ్ సమయంలో ఏఎస్సై వెంకన్న పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. మండలంలో ఇసుకను తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తూ పట్టుబడిన యజమాని, డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని సీఐ గోవర్ధనగిరి హెచ్చరించారు.



బోధన్ రెవెన్యూ కార్యాలయంలో ఉంచిన ఎడ్లబండ్లు



రెంజల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించిన ఇసుక ట్రాక్టర్

పసుపు రైతుల అభ్యున్నతికి ఫలిస్తున్న ప్రయత్నాలు

కమ్మర్‌పల్లి,నమస్తే తెలంగాణ: పసుపు రైతుల సంక్షేమం, వారి భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత నిరంతరం చేస్తున్న పోరాటంతో ఎట్టకేలకు పసుపు పార్క్‌కు మ్యాచింగ్ గ్రాంటు అందించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది.నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతున్న పసుపు స్పైసెస్ పార్క్‌కు కేంద్రం తన మ్యాచింగ్ గ్రాంటుగా రూ.20 కోట్లు అందించాలని నిర్ణయించింది. ఢిల్లీలో బుధవారం కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేశ్‌ప్రభును ఎంపీ కల్వకుంట్ల కవిత కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న పసుపునకు గిట్టుబాటు ధర రావాలన్నా, పసుపు రైతు శ్రమకు తగిన లాభాలు అందాలన్నా కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని, పసుపు స్పైసెస్ పార్క్ ఏర్పాటు చేయాలని మొదటి నుంచి ఎంపీ కవిత కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. పసుపు పార్క్‌ను ఏర్పాటు చేయడం తమతో కాదని కేంద్రం స్పష్టం చేయడంతో పసుపు రైతుల చిరకాల ఆకాంక్షలను గుర్తించి సీఎం కేసీఆర్ రైతుల డిమాండ్‌ను నెరవేర్చారు. కేంద్రం కాదన్నందున రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచే పసుపు పార్క్‌ను బాల్కొండ నియోజక వర్గంలో నెలకొల్పాలని నిర్ణయించి రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.30కోట్లు కేటాయించారు.ఈ నిధులతో వేల్పూర్ సమీపంలో స్థల సేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభించారు. డీపీఆర్ ప్రకారం పనులు వేగంగా జరుగుతున్నాయి.ఈ తరుణంలో పసుపు రైతుల సంక్షేమం కోసం ఎంపీ కవిత మరోసారి కేంద్రం దృష్టికి పసుపు బోర్డు అంశాన్ని తీసుకెళ్లారు. రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పసుపు పారు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వమే 42ఎకరాల స్థలం సేకరించి, రూ.30 కోట్లు కేటాయించిందని పసుపు పార్క్ ప్రాధాన్యతను కేంద్ర మంత్రి సురేశ్‌ప్రభుకు వివరించారు. దీంతో ఆయన కేంద్రం నుంచి రూ.20 కోట్లు ఇస్తామని తెలిపారు. పసుపునకు మంచి ధర వచ్చేలా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖతో సంప్రదించి సంయుక్తంగా కార్యాచరణ రూపొందిస్తామని. పసుపు ప్రాసెస్ చేసే బ్రాయిలర్‌లను అందజేసేందుకు నాబార్డును ఆదేశిస్తామని ఎంపీ కవితకు మంత్రి సురేశ్‌ప్రభు హామీ ఇచ్చారు.ఈ పరిణామాలతో పసుపు బోర్డు పనులు,దీనికి సంబంధించిన పనులు మరింత పురోగతి బాట పట్టనున్నాయి. ఫిబ్రవరి 3న స్పైస్ బోర్డు చైర్మన్, అధికారుల బృందం హైదరాబాద్‌కు, పసుపు పార్క్ స్థలానికి రానున్నారు. హైదరాబాద్‌లో సెమినార్ నిర్వహిస్తారు. పసుపు రైతులు, వ్యాపారులు ఇందులో పాల్గొంటారు. మొత్తంగా పసుపు పార్క్‌లో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక కృషిచేస్తారు.

స్పెషల్ టర్మరిక్ సెల్ ఏర్పాటు...

పసుపు రైతులకు ప్రయోజనకరంగా ఉండేందుకు, వారి అవసరాలు గుర్తించి తగు సేవలు అందించేందుకు స్పెషల్ టర్మరిక్ సెల్ ఏర్పాటు చేస్తున్నారు.ఈ సెల్‌ను ఫిబ్రవరిలో కేంద్ర మంత్రి సురేశ్‌ప్రభు ప్రారంభిస్తారు.ఈ సెల్‌తో పసుపు రైతులకు నాణ్యమైన పసుపు వంగడాలు అందుతాయి.పసుపు రైతుల అభ్యున్నతికి ఈ సెల్ ఎంతో కీలకంగా పనిచేయనుంది. కేసీఆర్ ప్రభుత్వం పసుపు రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని మరోసారి స్పష్టమైంది.తెలంగాణ ఉద్యమ సమయం నుంచి నేటి వరకు పసుపు రైతు సంక్షేమం విషయంలో టీఆర్ఎస్ ధృడ వైఖరితోనే ముందుకు సాగుతున్నది. పసుపు బోర్డు కోసం పార్లమెంటులో తనదైన శైలిలో పోరాటం చేస్తున్నారు.ఇందు కోసం పార్లమెంటులో ప్రైవేటు బిల్లును పెట్టారు. ఇటు పసుపు పార్క్ కోసం ఆమె ఎంతో కృషిచేస్తున్నారు. బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి సైతం ఆది నుంచి కృషిచేస్తున్నారు.

ఎంపీ కవిత కృషితోనే..



పసుపు రైతుల అభ్యున్నతికి కృషిచేస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవితకు రైతుల పక్షాన కృతజ్ఞతలు. కేంద్ర మంత్రితో చర్చించి పసుపు పార్క్‌కు రూ.20 కోట్లు మంజూరు చేయించడం ఆనందంగా ఉంది. ఇది పార్క్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది. స్పెషల్ టర్మరిక్ సెల్ ఏర్పాటుతో రైతులకు ప్రయోజన చేకూరనుంది. పసుపు పార్క్‌కు నిధులు, స్పెషల్ టర్మరిక్ సెల్ ఏర్పాటు చేయించడంలో ఎంపీ తీవ్ర కృషి చేశారు.

- వేముల ప్రశాంత్‌రెడ్డి,
మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే

జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రికి ఎంపీ కల్వకుంట్ల కవిత వినతి



పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజుకు వినతిపత్రం అందజేసిన ఎంపీ

నిజామాబాద్/ నమస్తే తెలంగాణ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో గతంలో ప్రతిపాదించిన ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై మరోసారి పరిశీలించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజును నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత కోరారు. ఢిల్లీలో బుధవారం కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజును ఎంపీ కవిత కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలోని జక్రాన్‌పల్లి వద్ద ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం మరోసారి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కోరారు. దీనికోసం కేంద్ర కమిటీ బృందాన్ని పంపాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ విజ్ఞాపనపై కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు సానుకూలంగా స్పందించారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేశ్ ప్రభును ఎంపీ కల్వకుంట్ల కవిత కలిశారు.

1612 ఎకరాల స్థలం సేకరణ...

జక్రాన్‌పల్లి: జిల్లాకో ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదనలో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు స్థల సేకరణలో భాగంగా జక్రాన్‌పల్లి మండలంలో 1612 ఎకరాల స్థలాన్ని సేకరించారు. ఇందులో 809.10 ఎకరాల స్థలం ప్రభుత్వ భూమి కాగా.. మరో 802.37 ఎకరాలు పట్టా భూములు, ఈ భూములు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయని 2008లో అప్పటి కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అనుకూలమైన స్థలం ఉందని అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపింది. 2014లో కేంద్ర విమానయాన శాఖ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం జక్రాన్‌పల్లికి వచ్చి స్థలాన్ని పరిశీలించింది. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ఇక్కడ స్థలం అనుకూలంగా ఉందని, కాని స్థలం 2000 వేల ఎకరాలు కావాలని తెలిపారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చుట్టుపక్కల పట్టా భూముల రైతులు ముందుకు వచ్చారు. కానీ, కొన్ని కారణాలతో ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదన నిలిచిపోయింది. ఎంపీ కల్వకుంట్ల కవిత చొరవతో మళ్లీ ఎయిర్‌పోర్టు ఏర్పాటు అంశం తెరమీదికి వచ్చింది. అందులో భాగంగా బుధవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి మరోసారి కేంద్ర బృందాన్ని పంపాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి





సత్యశోధక్ పాఠశాలలో ఉపాధ్యాయినులను డీటీడీవో సంధ్యారాణి, డిచ్‌పల్లి సుద్దపల్లి పాఠశాలలో, ధర్పల్లిలో..

సిరికొండ: సావిత్రి బాయిని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిణి ఎస్. సంధ్యారాణి అన్నారు. సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆడ బిడ్డలంటే తల్లిదండ్రులు భారమని భావించే నేటి సమాజంలో అబలకాదు సబల అని నిరూపించుకోవాలంటే చదువులో రాణిం చి స్వశక్తితో మనుగడ సాధించే దిశగా మహిళా లోకం ప్ర యాణించాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభు త్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న 13 మందికి ఉత్తమ అవార్డులను అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యా లు అలరించాయి. కార్యక్రమంలో ఎంపీపీ బోయిడి మంజు ల, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో చందర్ నాయక్, ఎం ఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాల య్య, సాల్మన్, సంతోష్, రాజేశ్వర్, మురళీ, మోజీరాం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్ర పరిధిలోని ఎస్టీ ఆశ్రమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిణి సంధ్యా రాణి, పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, యువజన సంఘం సభ్యులు హరీశ్, నరేశ్, సుశాంత్, వినోద్, ఎమార్పీ నాయకులు నక్క రాజేందర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయంలో..

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ప్రిన్సిపాల్ సరోజినిదేవినాయుడు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళా అధ్యాపకులకు సన్మానం

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బీసీ స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో టీయూలో శిరీషా బోయపాటి, డాక్టర్ శోభా, ప్రొఫెసర్ నసీమ్‌ను వీసీ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ యెండల ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ముందడుగు వేయాలని మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండ గోవర్ధన్ సూచించారు. జాగృతి విద్యా విభాగం ఆధ్వర్యంలో పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, ఉపాధ్యాయురాలు శాంతి లక్ష్మిని సన్మానించారు. కార్యక్రమంలో జాగృతి విద్యా విభాగం రూరల్ కన్వీనర్ అవుసల రాము, నాయకులు హజారీ అనిల్, రమణ, సునీల్, మహేశ్, జాషువా, సామాజిక ఉద్యమ నాయకులు గుర్రం రాజేశ్వర్, వెలిచెల మహేశ్, ఉపాధ్యాయుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘం సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి డీఆర్వో వినోద్ హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల వారి కోసం సొంతంగా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యానందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయినులను సన్మానించారు. అదే విధంగా టీ ఎస్సీ, ఎస్టీ యూఎస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వామి నాయక్, పడకల్ సర్పంచి సునీత, ఎంపీటీసీ సుజాత, మనోహరాబాద్ సర్పంచి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు శుభారత్నం, సూర్యకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూప్లా నాయక్ గురుకుల పాఠశాలలో..

ఇందల్వాయి: మండలంలని గన్నారం గ్రామ పరిధి రూప్లా నాయక్ గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా తెలంగాణ యువత కన్వీనర్ బాల్‌రాజ్, కోఆర్డినేటర్ గణేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంజరలో..

మోపాల్: మండలంలోని కంజర బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నళిని సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





పడకల్‌లో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఆర్డీవో వినోద్, రూప్లా నాయక్ తండాలో, మోపాల్‌లో..

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని పలువురు సర్పంచులు అన్నారు. మండలంలోని ధర్మారం, నడిపల్లి, సుద్దపల్లి, యానంపల్లి, రాంపూర్, మిట్టాపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలకు సంబంధించిన జమ ఖర్చుల వివరాలను సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచులు తాండ్ర అంజయ్య, ఈదర కస్తూరి, నాందేవ్, శ్రీనివాస్‌గౌడ్, ఆసాది సువర్ణ, గాంధారి రాజు, ఎంపీటీసీలు రవికిరణ్, భూసాయన్న, ఒడ్డెం సవిత, అజ్మీరబాబు, కూతురు సువర్ణ, గ్రామ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, తేజస్విని, వెంకటేశ్వర్లు, బాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



పెద్దవాల్గొట్‌లో గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

గోవింద్‌పల్లిలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని గోవింద్‌పల్లి గ్రామంలో సర్పంచి సుమలత అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధి నివేదికలను కార్యదర్శి నాగరాజు సభ్యులకు చదివి వినిపించారు. కార్యక్రమంలో నాయకులు రవి, ఎఫ్ఏ గోపి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపులో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నిజామాబాద్ రూరల్: గ్రామాల అభివృద్ధికి దోహదపడే ఇంటిపన్నుల చెల్లింపులో ప్రజలందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచుల అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గ్రామ సభల్లో తీర్మానం చేశారు. గుండారం, కొండూర్, మల్కాపూర్ (ఎం), పాల్దా గ్రామాల్లో సర్పంచులు దాసరి ఒడ్డెన్న, అశోక్, లక్ష్మి, మీనాల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. వివిధ ఎజెండా అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్యదర్శులు గిరిధర్‌రెడ్డి, గంగాధర్, ఉమ, లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దవాల్గొట్‌లో..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గొట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి మాలావత్ వసంత అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ఇలియాస్, కార్యదర్శి నరేందర్, వార్డు సభ్యులు రాములు, టీఆర్‌ఎస్ నాయకులు మాలావత్ చందర్‌నాయక్, డ్వాక్రా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిర్నాపల్లిలో..

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో సర్పంచి సక్రిబాయి అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఉప సర్పంచి పురుశోత్తం, ఎంపీటీసీ సత్తవ్వ, ఆర్ఐ షఫీయుద్దీన్, గ్రామమాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుదర్శన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కాల్పోల్‌లో..

మోపాల్: మండలంలోని కాల్పోల్ గ్రామంలో సర్పంచి బార్మల్ అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అజిత, కార్యదర్శి ఉమాకాంత్‌రావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడితోనే 'ఆత్మహత్యలు'



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ వికాస్

ధర్పల్లి: మనిషిలో దీర్ఘకాలికంగా మానసిక ఒత్తిడి ఉంటే మెదడులో రసాయనిక మార్పులు సంభవించి ఆత్మహత్యలకు పాల్పడతారని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ వికాస్ అచ్చంపేట్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, హంసవాహిని పాఠశాలకు చెందిన విద్యార్థులతో ఆత్మహత్యల నివారణపై బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ధర్పల్లికి చెందిన అప్పన్నగారి శ్యాంరావు స్మృతికి మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఒక మనిషి తీవ్రమైన ఒత్తిడి కారణంగానే ఆత్మహత్మలకు పాల్పడతారని అన్నారు. ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో లెక్చరర్ తిరుపతిగౌడ్, హంసవాహిని కరస్పాండెంట్ చక్రవర్తి శ్రీనివాస్, డైరెక్టర్లు మాన్‌సింగ్, రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా దేవాంగ సంఘం విరాళ సేకరణ



చెక్కు అందజేస్తున్న సంఘ సభ్యులు

జక్రాన్‌పల్లి: జిల్లా దేవాంగ సంఘం ఆర్మూర్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న భవన నిర్మాణానికి జిల్లా దేవాంగ సంఘం సభ్యులు కుల బాంధవుల వద్ద విరాళ సేకరణ కార్యక్రమం చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని దేవాంగ సంఘం వద్ద విరాళ సేకరణ చేశారు. జక్రాన్‌పల్లి గ్రామ దేవాంగ సంఘం తరఫున రూ. లక్ష విరాళం చెక్కు రూపంలో జిల్లా సభ్యులకు అందజేశారు. నాయకులు కొంగి మోహన్, బొప్పెన సురేశ్, కొంగి సదాశివ్, బిన్కి నారాయణ, కామని రామకృష్ణ, కామని ప్రసాద్, దొండి రమేశ్, బిన్కి మోహన్, పుచ్చుల మోహన్, పప్పుల చిన్నయ్య, బొప్పె నారాయణ, హన్మాండ్లు, గంగాధర్, భూమన్న, లక్ష్మణ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

సిరికొండ: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని సిరికొండ ఎంపీపీ బోయిడి మంజుల అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో పీఆర్టీయూ సంఘ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో చందర్ నాయక్, ఎంఈవో శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు మురళీ, రాజేశ్వర్, సంతోష్, రాష్ట్ర రమేశ్, నర్సయ్య, బాబన్న, రవీందర్, గోవింద రావు పాల్గొన్నారు.

బాడ్సిలో ఉచిత యోగా సదస్సు

మోపాల్: మండలంలోని బాడ్సి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉచిత యోగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు విద్యార్థులకు యోగా ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని మల్కాపూర్ (ఎం) సర్పంచి లక్ష్మి భర్త మాజీ సర్పంచి నాగాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్సీ భూపతిరెడ్డి సర్పంచి లక్ష్మిని బుధవారం పరామర్శించారు. ఎంపీపీ యాదగిరి, మండల వైస్ ప్రెసిడెంట్ రాజు, టీఆర్‌ఎస్ నాయకులు కుమార్ రెడ్డి, బోడ మహేందర్, దుడ్డు లింగన్న, పోశెట్టి ఉన్నారు.

బోధన్

ntnews.com ntnizamabad.com

సాలంపాడ్‌లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

బోధన్ రూరల్ : మండలంలోని సాలంపాడ్‌లో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతకాల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యవర ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం వారం రోజుల పాటు కొనసాగుతుందన్నారు. విద్యార్థులు గ్రామంలోని స్థితిగతులను తెలుసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, లెక్చరర్లు తదితరులున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

బోధన్ రూరల్ : గర్భిణులు, బాలింతలు ప్రతి రోజు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని హెల్త్ సూపర్ వైజర్ కరిపే రవీందర్ అన్నారు. బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో జాతీయ పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం జ్యోతితో పాల్గొన్నారు.

గ్రామ సభలు ప్రారంభం

నవీపేట : మండలంలో బినోలా నవీపేట, యంచ, సిరన్‌పల్లి, పోతంగల్‌లో గ్రామ సభలు ప్రారంభమైనట్లు ఎంపీడీవో సయ్యద్ సాజీద్ అలీ మంగళవారం తెలిపారు. ఆయా గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలపై చర్చిడం జరిగిందని అన్నారు. గ్రామ సభలకు ప్రజల నుంచి మంచి స్పందన కనిపించిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంలు మోస్రా కపిల, సుధాకర్, మొగులయ్య, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.లక్షా 80 వేలతో దవాఖాన అభివృద్ధి

ఎడపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.లక్షా 80 వేలతో అభివృద్ధి పరిచినట్లు ఎంపీపీ రజీతాయాదవ్ తెలిపారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ దవాఖానకు కాయకల్ప పథకం కింద రూ.లక్షా 50 వేలు మంజూరు కాగా యూడీసీ నిధుల నుంచి మరో రూ.30 వేలు ఖర్చు చేసి రూ.లక్షా 80 వేలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీతో పాటు దవాఖాన అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుర్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

రుద్రూర్ : మండల కేంద్రంలో కురుమ సంఘం మండల నూతన కార్యవర్గం బుధవారం ఎన్నిక చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కుర్మ సభ్యులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకుని మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా ఒరికే గంగాధర్, ఉపాధ్యక్షుడిగా కుర్మ సంతోష్, కార్యదర్శిగా కె.మల్లేశ్, సహాయ కార్యదర్శులుగా కుర్మ గంగారాం, పోశెట్టి, కోశారికారిగా మల్లేశ్, సలహాదాడిగా సాయిలు ఎన్నికయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవీపేట : మండల కేంద్రంలో సింగిల్ విండోలో టీఆర్‌ఎస్ నాయకులు విండో చైర్మన్ న్యాలకంటి అబ్బన్న ఆధ్వర్యంలో 2018 సంవత్సరానికి సంబంధించి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ న్యాలకంటి అబ్బన్న మాట్లాడుతూ.. తమ విండో ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రస్తుతం నవీపేట విండో సభ్యుల సహకారంతో అభివృద్ధి పథంలో కొనసాగుతుందని అన్నారు. తాను పదవి బాధ్యతలు స్వీకరించే సమయంలో నష్టాల్లో ఉన్న విండోను అభివృద్ధి పథకంలోకి తీసుకువచ్చామన్నారు. తమ విండో అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ కవిత, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌రావు పట్వారీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ నర్సింలు యాదవ్, విండో డైరెక్టర్లు, జిలాని, భీంరావు, విండో కార్యదర్శి నరేశ్, మహేశ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు

ఎంఎస్‌ఎఫ్ నాయకుల వినతి

శక్కర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎంఎస్‌ఎఫ్‌కు చెందిన నాయకులు బుధవారం బోధన్ తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఉద్యమాలకు ఊతం కల్పించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసీఆర్ తమ సమస్యపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి అడ్డాకుల తిమ్మప్ప, కనిగేకర్ గంగాధర్, గంగన్ నర్సింలు, బొర్ర శంకర్, సాయిలు, లాలు, బాలమణి, సావిత్రి, పోశెట్టి, భరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'కు సహకరించాలి

బోధన్, నమస్తే తెలంగాణ : బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై స్వయం సహాయక సంఘాలకు చెందిన నాయకులతో బుధవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి నాయక్ సదరు సభ్యులకు పలు సూచనలు చేశారు. మహిళా సంఘాల ద్వారా పట్టణంలోని ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని, బహిరంగ మలమూత్ర విసర్జన నివారించేందుకు, తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్యమే ధ్యేయంగా మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని సదరు సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 4,5 తేదీల్లో వార్డుల వారీగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామని ఆయన వివరించారు. ఈనెల 8వ తేదీన బోధన్ పట్టణంలో పారిశుధ్యాన్ని పరిశీలించేందుకుగాను ఢిల్లీ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పారిశుధ్య కార్యక్రమాలకు బోధన్ పట్టణ ప్రజలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల నాయకులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి నాయక్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ లింగంపల్లి శివానందం, మెప్మా టీఎంసీ అంగడి శ్రీనివాస్, ఎస్‌హెచ్‌జీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



సదస్సులో సూచనలు చేస్తున్న కమిషనర్



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

బహిరంగ మలవిసర్జనకు వెల్లవద్దంటూ..

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జనకు వెల్లవద్దంటూ బుధవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ అజ్మీరాస్వామి నాయక్‌తో పాటు సిబ్బంది పలువురికి అవగాహన కల్పించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఉదయం పూటే సందర్శించిన కమిషనర్‌తో పాటు సిబ్బంది బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్న వారిని అడ్డుకున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. బహిరంగ మలవిసర్జనకు వెళ్లే వారికి జరిమానాలు విధిస్తామని మున్సిపల్ కమిషనర్‌తో పాటు సిబ్బంది పలువురికి అవగాహన కల్పించారు.

భూ రికార్డుల ప్రక్షాళనతో రైతులకు మేలు



దోమలెడ్గిలో రైతులకు 1బీ అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి

కోటగిరి : భూ రికార్డుల ప్రక్షాళనతో రైతులకు ఎంతో మేలు జరిగిందని దోమలెడ్గి సర్పంచి అనంత విఠల్ అన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన అనంతరం అభ్యంతరాలను కంప్యూటర్‌లో సరి చేసి రెండో విడత గ్రామ సభలో భాగంగా బుధవారం రెవెన్యూ అధికారులు దోమలెడ్గి, బర్దీపూర్‌లో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సరి చేసిన రికార్డుల వివరాలను గ్రామస్తులకు ఇన్‌చార్జి తహసీల్దార్ చదివి వినిపించారు. దోమలెడ్గిలో 60 మంది రైతులకు 1బీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి అనంత విఠల్, కార్యదర్శి సయ్యద్, వీఆర్వో అశోక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోస్రాలో..

వర్ని : భూరికార్డుల ప్రక్షాళన రైతులకు మంచి అవకాశం అని జడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మోస్రాలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూరికార్డుల ప్రక్షాళన గ్రామసభకు భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో రెవెన్యూ అధికారులు రైతుల వద్దకు వచ్చి మరీ భూ సమస్యలను పరిష్కరించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అది తెలంగాణ ప్రభుత్వ గొప్పదనం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

మండలంలో కల్లు దుకాణాల బంద్

రెంజల్ : మండలంలోని నీలా, పేపర్‌మిల్ గ్రామాల్లో లైసెన్స్ లేకుండా కల్లు విక్రయిస్తున్న దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించడంతో ఆయా గ్రామాల్లో దుకాణాలను బంద్ చేశారు. సదరు ముస్తేదారులు లైసెన్స్ లేకుండా కొన్ని నెలలుగా నీలా, పేపర్‌మిల్ గ్రామాల్లో కల్లు వ్యాపారం జరుగుతుందన్న సమాచారం మేరకు బోధన్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి, విక్రయించేందుకు నిల్వ చేసిన కల్లును ధ్వంసం చేశారు. కల్తీ కల్లు శాంపిల్‌ను ల్యాబ్‌కు పంపారు. ముస్తేదారులపై గతంలో కేసులు నమోదైన తిరిగి కొనసాగడంపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కల్లు శాంపిల్‌ను సేకరించిన అధికారులు ల్యాబ్ నుంచి వచ్చే నివేదిక ఆధారంగా సదరు ముస్తేదారులపై పీడీ యాక్ట్ కింద కేసులు ఉంటాయని బోధన్ ఎక్సైజ్ సీఐ రాములు బుధవారం విలేకరులకు తెలిపారు. మండలంలో కల్తీ కల్లు విక్రయిస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని సీఐ తెలిపారు.

'చలో గజ్వేల్'ను విజయవంతం చేయండి

కోటగిరి : సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న చేపట్టనున్న చలో గజ్వేల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో 7న చలో గజ్వేల్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో నరేశ్‌కుమార్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ యూనియన్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యోగి వివేక్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, వెంకటేశ్, కృష్ణామోహన్, ఆయా ఉపాధ్యాయులు, సంఘాలు మద్దతూ తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

బోధన్ పట్టణంతో పాటు వర్ని, రుద్రూర్‌లో ఆయా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిభాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. సావిత్రిబాయి పూలే జీవితం ఎంతో ఆదర్శవంతమైనదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల వారీ అభివృద్ధి కోసం సావిత్రి బాయి పూలే చేసిన సేవలు మరువలేనివని అన్నారు. భారత దేశం గర్వించదగిన మహిళ అని అన్నారు. విద్యార్థులు పూలేను ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలని అన్నారు. అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రుద్రూర్‌లో..

– శక్కర్‌నగర్/వర్ని/రుద్రూర్



శక్కర్‌నగర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



వర్నిలో..

విద్యార్థులకు ఉచిత ట్యూషన్



ఫ్రీ ట్యూషన్ నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో బుధవారం తులసీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాయంత్రం పూట ఫ్రీ ట్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీ ట్రస్ట్ వ్యవస్థపకుడు ఆర్.గంగాధర్ మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు ట్రస్ట్ సహకారంతో ఫ్రీ ట్యూషన్ కార్యక్రమాన్ని సాయంత్రం పూట నిర్వహిస్తున్నామన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సక్రు, బాబుతో పాటు తదితరులున్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



సిద్దార్థ కళాశాలలో..



నివేదిత ఎడ్యుకేషన్ సొసైటీలో..



గురుకుల పాఠశాలలో..

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : ఆర్మూర్‌లోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నవీన్‌యాదవ్, ప్రిన్సిపాల్ నరేశ్, వైస్ ప్రిన్సిపాల్ రాకేశ్‌గౌడ్, అధ్యాపకులు ఉమేశ్వర్, బాల్‌రాజ్, రాజేశ్వర్, దామోదర్, శైలజ, అర్చన, మౌనిక పాల్గొన్నారు.

పట్టణంలో..

ఆర్మూర్ టౌన్ : భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం పట్టణంలోని నివేదిత ఎడ్యుకేషన్ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి గిరిజన విద్యార్థి సంఘం జిల్లా చైర్మన్ కేతావత్ వాసునాయక్, సొసైటీ ప్రతినిధులు మైలారం బాలు, గోదావరి, అనిత, సురేందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్ రూరల్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఆయా పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిప్రి గురుకుల పాఠశాల, మామిడిపల్లి మానస హైస్కూల్, ఫత్తేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్ : మండలంలోని మాందాపూర్‌లో జనతా యూత్ ఆధ్వర్యంలో, మదన్‌పల్లిలో గ్రామస్తుల సమక్షంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాందాపూర్‌లో జనతా యూత్ అధ్యక్షుడు ఆరుట్ల నరేశ్, మదన్‌పల్లిలో సర్పంచి లత, ఈవోపీఆర్డీ సురేందర్ తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు.

వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ బృందం



వార్డుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ అధికార, పాలక బృందం

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని 4వ, 16వ వార్డు పరిధిలోని జర్నలిస్టు కాలనీ, గోల్‌బంగ్లా, భాజన్న గైని ప్రాంతాల్లో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ పర్యటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కురి లింగాగౌడ్, కౌన్సిలర్లు పండిత్‌ప్రేమ్, జీవీ నర్సింహారెడ్డి, పోల మధుకర్‌లతో కలిసి పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ టీఎంసీ ఉదయశ్రీ, సీవోలు రాజలింగం, సంతోష్, రిసోర్స్ పర్సన్లు లహరి, జాగిర్దార్ శ్రీనివాస్, శానిటరీ ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



పూజలు చేస్తున్న మాలాధారులు

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని జంబి హనుమాన్ మందిర కమిటీ చైర్మన్ సుంకరి రంగన్న నివాసంలో బుధవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. పురోహితులు నగేశ్ శర్మ గురుస్వామి హాజరై శాస్త్రోక్తంగా సుబ్రహ్మణ్యస్వామి, గణపతి, అయ్యప్ప పూజ, అభిషేకం, మెట్ల పూజ, హారతి నిర్వహించారు. అనంతరం జరిగిన అయ్యప్ప భిక్ష అన్నదానం కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్, కమిషనర్ ఎ.శైలజ, కౌన్సిలర్లు, అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో కంటి శిబిరం

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని లయన్స్ భవనంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యుడు భుజంగరెడ్డి శిబిరంలోని 52 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 9 మందికి కంటిలో మోతి బిందు ఉన్నట్లుగా నిర్ధారించారు. శస్త్ర చికిత్సకు లయన్స్ కంటి దవాఖాన నిజామాబాద్‌కు తరలించారు. కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు గంగారెడ్డి, జోనల్ చైర్మన్ అంబల్ల తిరుపతి, కోశాధికారి డి.నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి

నందిపేట్ రూరల్ : రైతు అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో రికార్డుల వివరాల ఆన్‌లైన్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ఉమాకాంత్‌రావు వీఆర్వోలకు సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భూ రికార్డుల్లో తప్పులు లేకుండా చేసిన డాటా ఎంట్రీ కంప్యూటర్‌లో పొందుపర్చే బాధ్యత వీఆర్వోలదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, వీఆర్వోలు మహ్మద్ షఫీ, బషరత్, గంగాధర్, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దళిత సంఘ నాయకులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దళిత సంఘ నాయకులు

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : ఆర్మూర్ నియోజకవర్గ దళిత సంఘ నాయకులు బుధవారం హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ అంబేద్కర్ భవన నిర్మాణ శంకుస్థాపన చేసేందుకు సమయం ఇవ్వాలని ఎమ్మెల్యేను దళిత సంఘ నాయకులు కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సారంగి సాందన్న, టీఆర్ఎస్ మాక్లూర్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, మామిడిపల్లి ఎంపీటీసీ వడ్లూరి రాజగంగారాం, మంథని ఉపసర్పంచి మెట్టు సంతోష్, యోజకవర్గ జీవన్న యువసేన అధ్యక్షుడు లక్కంపల్లి మహేందర్, దళిత సంఘ నాయకులు అంకంపల్లి రవి, సిరిసిల్లా క్రాంతికుమార్, శెట్‌పల్లి నారాయణ, సీహెచ్. విద్యాసాగర్, వినయ్, ఫత్తేపూర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

టీయూజేఏఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్ ఫోరం ఆర్మూర్ డివిజన్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను ముద్రించిన ఉర్దూ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించి, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీయూజేఏఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జాఫర్ అలీ, అర్గనైజింగ్ సెక్రటరీ సైఫ్ అలీ, హయెద్ అలీ, ఏంఏ. నఖీం తదితరులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన ఈఈ



గ్రామస్తులతో కలిసి చెరువును పరిశీలిస్తున్న ఈఈ ఖీమానాయక్

మాక్లూర్ : మండలంలోని ధర్మోరా పంచాయతీ పరిధి మాందాపూర్ శివారులోని ఖజానా చెరువులో గుత్ప లిఫ్ట్ ఏర్పాటు చేసే స్థలంతో పాటు, పైప్‌లైన్ వేసే కొచ్చెరువు ప్రాంతాన్ని జిల్లా నీటి పారుదల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఈఈ ఖీమానాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంతో పాటు, గొట్టుముక్కల, లక్ష్మాపూర్ శివారులో ఉన్న 400 ఎకరాలకు సాగునీరందడం లేదని, చివరి ఆయకట్టులో గ్రామాలున్న మాట వాస్తమేనని మండల రెవె న్యూ అధికారితో ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. సుమారుగా 2 కోట్ల రూపాయలు ఖర్చు వుతాయని అంచానా వేశారు. ఉన్నతాధికారులకు అంచనా నివేదికలను అందజేస్తానని హామీ ఇచ్చారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

నందిపేట్ : మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని ఈవోపీఆర్డీ రవీశ్వర్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్నులు సకాలంలో వసూలు చేసిన పంచాయతీలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందని పేర్కొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు గ్రామసభలో తీర్మానం



కుద్వాన్‌పూర్‌లో..



మదన్‌పల్లిలో..

నందిపేట్ రూరల్ : మండలంలోని కుద్వాన్‌పూర్, డొంకేశ్వర్, సిర్‌పూర్ గ్రామాల్లో అధికారులు బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని మౌలిక వసుతుల కల్పనపై గ్రామసభల్లో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కుద్వాన్‌పూర్‌లో గ్రామ సభలో సర్పంచి మంగ్లారం ధర్మన్న మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తూ అభివృద్ధి ప్రణాళికలు రచిస్తుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవీశ్వర్‌గౌడ్, డొంకేశ్వర్ సర్పంచి గుద్దేటి హరిదాస్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు

మాక్లూర్ : మండలంలోని మదన్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు బియ్యం సరఫరా కాకపోడంతో 5 రోజులుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండడం లేదని హెచ్‌ఎం, ఈవోపీఆర్డీ సురేందర్ దృష్టికి తీసుక వచ్చారు. మండలంలోని గుంజిలి, మదన్‌పల్లి, చిన్నాపూర్ గ్రామాల్లో సర్పంచులు సుధాకర్, తలారి లత, చెలిమెల ప్రమీలా అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. మూడు గ్రామాల్లో 100 శాతం ఐహెచ్ఎల్ నిర్మాణం పూర్తయిందన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

భీమ్‌గల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆడ బిడ్డలకు అండగా నిలుస్తోందని జడ్పీటీసీ బాదావత్ లక్ష్మి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మందికి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం అందజేసి మాట్లాడారు. గతంలో ఆడ బిడ్డల సంక్షేమం గురించి ఏ ప్రభుత్వాలు ఆలోచించలేదన్నారు. మహిళల సంక్షేమానికి పాటు పడుతున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుణ్‌వీర్‌రెడ్డి, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దొన్కంటి నర్సయ్య, జిల్లానాయకుడు బదావత్‌శర్మనాయక్,మండల ఉపాధ్యక్షుడు శివసారినర్సయ్య, సర్పంచులు రవినాయక్, ఆర్మూర్‌మహేశ్, పశుల రాజమల్లు, కొమ్ము నరేశ్, బాజంమధు, అప్సర్, చెరుకు నరేశ్, బుర్ర దేవేందర్‌గౌడ్ నాయకులు మల్లెల లక్ష్మణ్, గడాల లక్ష్మణ్, ధర్మపురి, దేవన్‌పల్లి సుమన్, తోట శంకర్, ధర్మపురి, బొదిరే గంగారాం, మోయిస్, భూమాగౌడ్, మూడెడ్ల అశోక్ తహసీల్దార్ బావయ్య పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న నాయకులు


సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మండలంలోని గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన షేక్ హైమద్‌బీకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.75వేల చెక్కును బుధవారం టీఆర్‌స్ మండల అధ్యక్షుడు గుణ్‌వీర్‌రెడ్డి, సర్పంచి కొమ్ము నరేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హన్మాచారి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తనను ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గట్టు ప్రవళిక, శ్యాం, నాయకులు బుర్ర దేవేందర్‌గౌడ్, లక్ష్మీనర్సాగౌడ్, మహేశ్, రమేశ్, అయూబ్, చాంద్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ అసోసియేషన్ ఏర్పాటు

కమ్మర్‌పల్లి,నమస్తే తెలంగాణ : మండలంలోని ఉప్లూర్ గ్రామ వాలీబాల్ అసోసియేషన్ బుధవారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా మేడిపల్లి రాజేశ్, ఉపాధ్యక్షుడిగా ఎస్.కె. అఫ్రోజ్, కార్యదర్శిగా విభూది అనిల్, సభ్యులుగా మధు, మహేందర్, అరవింద్, ప్రవీణ్, మహేశ్ ఎంపికయ్యారు. క్రీడాకారులను ప్రోత్సహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగు తీసుకురావాలని నిర్ణయించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ రేగుంట దేవేందర్, హైస్కూల్ హెచ్.ఎం.రమ్య, పీఈటీ మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాటి హనుమాన్ వార్షికోత్సవం

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండల కేంద్రమైన కమ్మర్‌పల్లిలో బుధవారం పాటి హనుమాన్ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలయ కమిటీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నాలుగో సంవత్సరం పూర్తయిన సందర్భంగా బుధవారం ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. హారతి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో చేపట్టారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

భీమ్‌గల్ : మండలంలోని ముచ్కూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుంటశ్రీనివాస్‌రెడ్డిని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం చేశారు. ఈ మేరకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాదరి రాజన్న నియామకపత్రం అందజేశారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుంట శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనాథం, శ్రీధర్, రాజశేఖర్, ప్రవీణ్, బాలయ్య, సంపూర్ణ, రాజ్‌కుమార్, సురేశ్, కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌రోజ్ యూత్ భవనానికి నిధులు మంజూరు

వేల్పూర్ : మండల కేంద్రంలోని రెడ్‌రోజ్ యూత్ భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల నిధులు మంజూరు చేసినట్లు అధ్యక్షుడు దయాకర్ బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. యూత్ భవనం పనులు పూర్తి కావడానికి మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నిధులు మంజూరు చేయించారన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త కలెక్టర్‌ను కలిసిన టీసెర్ప్ జేఏసీ నాయకులు

కమ్మర్‌పల్లి,నమస్తే తెలంగాణ : జిల్లాకు నూతనంగా రానున్న కలెక్టర్ ఎం.మోహన్‌రావును బుధవారం హైదరాబాద్‌లో టీసెర్ప్ జేఏసీ రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినట్లు జేఏసీ రాష్ట్ర నాయకుడు, కమ్మర్‌పల్లి సెర్ప్ ఏపీఎం కుంట గంగారెడ్డి తెలిపారు. సెక్రటేరియట్‌లో పీఆర్.ఆర్‌డి సహాయ కార్యదర్శిగా పనిచేసిన కలెక్టర్ మోహన్‌రావుతో సెర్ప్ కార్యకలాపాల నేపథ్యంలో ఉన్న అనుబంధంతో, ఆయన అందించిన సేవల దృష్ట్యా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు గంగాధర్, నర్సయ్య, మహేందర్ రెడ్డి, సుభాష జానయ్య, రాజారెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీసెర్ప్ జేఏసీ నాయకులు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

బాల్కొండ : బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పీఆర్టీయూ క్యాలెండర్లను బుధవారం తహసీల్దార్ పండరీనాథ్, ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాల్కొండ సర్పంచి గంగాధర్, పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్, మనోహర్, ప్రసాద్, దేవానంద్, రాజేందర్, శ్రీనివాస్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, సురేశ్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో గ్రామసభలు

మోర్తాడ్ : మండలంలోని దోన్‌పాల్, గాండ్లపేట్, ధర్మోరా, తిమ్మాపూర్, సుంకెట్ గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు లింగన్న, రాజేశ్వర్, రాజేందర్, భూమేశ్వర్, మధు, ఎంపీటీసీలు జయవీర్, లత, లలిత, శిరీష పాల్గొన్నారు.

తడ్‌పాకల్‌లో..

ఏర్గట్ల : తడ్‌పాకల్ గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో సిబ్బంది పలు అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సర్పంచి లోలపు లావణ్య తెలిపారు. 14 ఫైనాన్స్ నిధుల వినియోగం వివరాలు వెల్లడించారు. గ్రామస్తులు ఇంటి, నీటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగాదాస్, టీఆర్‌ఎస్ నాయకులు చిన్నారెడ్డి, అశోక్, అస్రఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారి నియామకంపై హర్షం

వేల్పూర్ : మండల విద్యాధికారి లింగమూర్తి జిల్లా నోడల్ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పీఆర్టీయూ మండల నాయకులు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నోడల్ అధికారిగా నియామకానికి కృషి చేసిన డీఈవో రాజేశ్‌కు పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌నర్సింహరావు, మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతయ్య,శివప్రసాద్, విజయ్‌కూమార్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ


మోర్తాడ్‌లో..


ఏర్గట్లలో..

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : సావిత్రి బాయి పూలే జీవితం ఎంతో ఆదర్శవంతమైనదని ఎంపీపీ మలావత్ కౌసల్య అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భాషిత జూనియర్ కళాశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు, బాలికలకు అక్షర జ్ఞానం, విద్యా దానం చేయడానికి తొలిసారిగా బాలికలకు పాఠశాల ఏర్పాటు చేసిన పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించారు.ఏవైఎస్ గౌరవాధ్యక్షుడు పాలెపు నర్సయ్య, ఎంపీటీసీ రాజన్న, ప్రిన్సిపాల్ రాజశేఖర్, హరీశ్, మనీశ్, ఆంజనేయులు, అవినాశ్, రవీందర్ పాల్గొన్నారు. కోనాసముందర్ హైస్కూల్ హెచ్.ఎం. మనోహర్, ఉపాధ్యాయుడు మారుతి పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్: మండల కేంద్రంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని దళిత బహుజన, రాజకీయ ప్రజాసంఘాల జేఏసీ, బీఎస్పీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మల్లూరి రాజారాం, జాంభవ, గంగాధర్, సతీశ్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో..

నిజామాబాద్ లీగల్: కాలానికి అనుగుణంగా కార్యాచరణను రూపొందించుకోవడానికి క్యాలెండర్ ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కె. సుజన అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్‌లో జిల్లా న్యాయవాదుల పరపతి సంఘం రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పరపతి సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్ సుబేదార్, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ధర్పల్లి రాజేశ్వర్‌రెడ్డి, అదనపు జిల్లా జడ్జిలు ఉదయకుమార్, కె.సుదర్శన్, సీనియర్ సివిల్ జడ్జిలు శ్రీనివాస శివరామ్, సూర్యచంద్రకళ, జూనియర్ సివిల్ జడ్జిలు మేరి సారా దానమ్మ, మహ్మద్ అబ్దుల్ అక్తర్, మహ్మద్ అబ్దుల్ జావీద్ పాషా, రామలింగం, పెద్ది చందన, పరపతి సంఘ కార్యదర్శి మిథుల్‌కుమార్, న్యాయవాదులు బండారి కృష్ణానంద్, తులసిదాస్, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

జ్యూడిషియల్ ఎంప్లాయీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా కోర్టు కాన్ఫరెన్సు హాల్‌లో నిర్వహించిన మరో కార్యక్రమంలో జిల్లా జ్యూడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రూపొందించిన క్యాలెండర్‌ను జిల్లా జడ్జి కె. సుజన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జ్యూడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి సయ్యద్ రబ్బానీ, ఉద్యోగ నేతలు ప్రకాశ్, బల్వంత్‌రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాను టీఎన్జీవో అధ్యక్షుడు అలుక కిషన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోల శ్రీనివాస్, మసూద్, సాజీద్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా క్యాలెండర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తన చాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలని అన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇప్పకాయల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కీర్తి సుదర్శన్, జిల్లా బాధ్యులు రమేశ్ లాల్, సాయి ప్రసాద్, సంజయ్, విజయ్ కుమార్, లక్ష్మీనర్సయ్య మండల నాయకులు బద్రినాథ్, శ్యాం, గంగాప్రసాద్, సాయిలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

వినాయక్‌నగర్: ఐసీడీస్ ఉద్యోగుల సమస్యలను పర్కిరించాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ఐసీడీఎస్ పీడీ స్రవంతిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.





హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ
11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్- పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్
11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఎ బొల్లారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్
11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు వెంటనే ప్రారంభించాలని ఎంపీడీవో మర్రిసురేందర్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇందల్వాయి, డిచ్‌పల్లి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శ్రమశక్తి సంఘాల ఏర్పాటులో శ్రద్ధ చూపాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో సంజీవ్‌కుమార్

నిజామాబాద్ రూరల్: ఉపాధి హామీ కూలీలతో శ్రమశక్తి సంఘాల గ్రూపులను ఏర్పాటు చేయడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రూరల్, మోపాల్ ఉమ్మడి మండలాల ఎంపీడీవో సంజీవ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రూపులో 20 నుంచి 40 మధ్య కూలీలతో సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే సంఘంలో ఉండేలా గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉమ్మడి మండలాల్లో 1364 శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 229 శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు చేయడం పూర్తయిందన్నారు. మిగిలిన సంఘాలు కూడా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శ్రమశక్తి సంఘాలు పూర్తయిన వెంటనే కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. సమావేశంలో పర్యవేక్షకుడు రాజేందర్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ కె. మానస, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమేశ్‌కుమార్, ప్రభాకర్ రెడ్డి, గంగాధర్, హరీందర్, సాయిప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మణ్, సాగర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టూటా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: తెలంగాణ విశ్వవిద్యాలయంలో టూటా ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు వీసీ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి టూటా సభ్యులకు తినిపించారు. వీసీ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో పరిశోధనలతో పాటు బోధనలో ముందుండాలన్నారు. టూటా అధ్యక్షుడు కె.రాజా రాం, ప్రధాన కార్యదర్శి పున్నయ్య, ఉపాధ్యక్షుడు సంపత్‌కుమార్, కార్యదర్శులు మూసకురీషి, నందిని, అతిక్‌సుల్తాన్‌గోరి, ఎం.యాదగిరి, అత్తర్ సు ల్తానా, ఎ.నాగరాజు, శాంతాబాయి, ప్రిన్సిపాల్ శిరీషాబోయపాటి పాల్గొన్నారు.

జాతీయ సెమినార్ బ్రోచర్ల ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: తెలంగాణ విశ్వవిద్యాలయం మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో నిర్వహించే రెండురోజుల జాతీయ సెమినార్ బ్రోచర్లను వీసీ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్, సెమినార్ కన్వీనర్ వి.వసుంధరదేవి బుధవారం వీసీ చాంబర్‌లో ఆవిష్కరించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గిరిజన మహిళల సాధికారత అనే అంశంపై ఫిబ్రవరి 2, 3 తేదీల్లో ఈ సెమినార్ ఉమెన్స్ కళాశాలలో జరుగుతుందని సెమినార్ కన్వీనర్ వి.వసుంధరదేవి తెలిపారు.

సమాచార హక్కుచట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ యూనివర్సిటీ వైస్‌చాన్సిలర్ పి.సాంబయ్య చేతుల మీదుగా బుధవారం సమాచార హక్కు సంస్థకు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆర్‌టీఐ సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌టీఐ స్టేట్ డైరెక్టర్ ఎంఏ సలీమ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంకం శ్యామ్‌రావు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు భుజంగం లింగం, వైస్‌ప్రెసిడెంట్ మక్సూద్, మహ్మద్ అజాద్ పాల్గొన్నారు.

ఎమ్మార్సీలో ముగిసిన ఆడిట్ విచారణ

■ నిబంధనలకు విరుద్ధంగా ఇంక్రిమెంట్ల మంజూరు
■ ప్రొసీడింగ్స్ లేకుండానే వేతనాలు మంజూరైనట్లు తేటతెల్లం

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: నిజామాబాద్ ఎమ్మార్సీలో ఆడిట్ విచారణ ముగిసింది. నమస్తే తెలంగాణ నిజామాబాద్ టాబ్లాయిడ్‌లో వచ్చిన వార్తలు వాస్తవామేనని ఆడిట్ బృందం విచారణలో తేలింది. జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్సీల్లో అక్రమాలు జరిగాయని, డిసెంబర్ మాసంలో 'నమస్తే తెలంగాణ'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అధికారులు స్పందించి ఆడిట్ విచారణకు ఆదేశించారు. జిల్లా లో ఎక్కువ మొత్తంలో ఈఎల్స్, సరెండర్ లీవ్స్‌ను ప్రిజర్వ్ చేసుకున్నది, సస్పెన్షన్ కు గురై కూడా సెటిల్‌మెంట్ కాకుండా అన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు ఇచ్చినట్లు, అనుమతులు లేకుండా విదేశాల పర్యటనలతో పాటు అదర్‌దెన్ సీఏల్స్‌తో పాటు, వారికి ఇంక్రిమెంట్ ఇచ్చినట్లు ముగ్గురు కమిటీ సభ్యుల విచారణలో తేలింది. గత నెలలో ప్రారంభమైన విచారణ ఐదు రోజుల పాటు జరిగింది. 2012లో ఎమ్మార్పీ వ్యవస్థ రద్దయిన తర్వాత అమల్లోకి వచ్చిన ఎమ్మార్సీల్లో బోధనేతర విధుల్లో ఉపాధ్యాయులు చేరిన తర్వాతనే అక్రమాలు చోటు చేసుకున్నాయని విచారణలో వెలుగులోకి వస్తున్నాయి. అర్బన్‌లో 40 స్కూళ్లలోని 132 మంది ఉపాధ్యాయుల, రూరల్‌లో 65 స్కూళ్లకు సంబంధించిన 183 మంది ఉపాధ్యాయుల సర్వీసు బుక్కుల ను పరిశీలించారు. అందులో నమోదైన వివరాలకు ట్రెజరీ బుక్ ఆఫ్ రికార్డుల్లో ఉన్న వివరాలను పరిశీలించారు. కొన్ని స్కూళ్లలో ఇద్దరేసి టీచర్లకు ఈఎల్స్ ఇస్తే, మరికొ న్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఆరు సంవత్సరాలుగా ఈఎల్స్ ఇస్తున్నట్లు తెలిసింది. అయితే హౌస్‌హోల్డ్ సర్వే, ఎల్ఈటీ ట్రైనింగ్, పల్స్ పోలియో, ఎన్నికల విధు లు, వేసవిలో ఎలాంటి పనులు చేశారో అందుకు ఎలాంటి ప్రొసీడింగ్స్ వచ్చాయి వాటిని డీడీవోలు ఆన్‌లైన్ చేసి వేతనాలు ఇచ్చారనేది మాత్రం స్పష్టం కాలేదు. ఐదు సంవత్సరాలుగా ఎంఈవోల కాలంలో ఈ తతంగమంతా కొనసాగుతూ వస్తోంది. ఈ మేరకు ముగ్గురు సభ్యుల బృందం సమాచారన్ని క్రోడీకరించి డీఈవోకు నివేదిక సమర్పించనున్నారు. దాని ప్రకారమే చర్యలు తీసుకునేందుకు అధికారులు పావులు కదుపుతున్నారు.

నేటి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: నిజామాబాద్ నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే అధికారికంగా గురువారం ప్రారంభమవుతుందని, స్వచ్ఛ భారత్ మిషన్ అడిషనల్ మిషన్ డైరెక్టర్ నవీన్‌కుమార్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పోటీపడుతుండడంతో మెరుగైన ర్యాంకింగ్ కోసం నగర పాలక కృషి చేస్తోంది. అందుకే స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ పోర్టల్‌ను విడుదల చేశారు. సంబంధిత వెబ్‌సైట్, యాప్‌ల డౌన్‌లోడ్ కార్యక్రమం నిర్వహించారు. అధికారికంగా కార్పొరేషన్ పరిధిలో ఆరు వేల మంది యాప్ డౌన్‌లోడ్‌కు కార్పొరేషన్ అధికారులు, మెప్మా సిబ్బందితో కలిసి కృషి చేశారు. ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వారికి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం ఫోన్ చేసి నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనులు, జవాబుదారితనం, ఆన్‌లైన్ సేవలు మొదలైన అంశాలను అడిగి తెలుసుకుంటారు. వారి అడిగిన విషయాలకు జవాబులు చెప్పిన విధంగా మార్కులుంటాయి.

డీడీ ముర్తుజా పై కొనసాగుతున్న విచారణ

■ పలువురు జర్నలిస్టుల ఆరోపణలపై విచారణకు కలెక్టర్ ఆదేశం
■ ఇద్దరు సభ్యులతో విచారణకు టీం ఏర్పాటు

కలెక్టరేట్: సమాచార శాఖ డీడీ ముర్తుజా వ్యవహారం, విధులపై నిర్లక్ష్య వైఖరి, జర్నలిస్టుల ఫిర్యాదుల మేరకు స్పందించిన ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి.. ముర్తుజా పై విచారణకు ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో వినోద్‌కుమార్ విచారణ అధికారిగా సేకరించిన పలు సమాచారం రికార్డులను డీపీఆర్వో కార్యాలయం నుంచి తీసుకువచ్చి సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఐఅండ్‌పీఆర్ కమిషనర్ నవీన్ మిట్టల్‌కు ఇన్‌చార్జి కలెక్టర్ డీడీ ముర్తుజా వ్యవహారం, అక్రమాలకు సంబంధించి చర్యలు తీసుకునే విధంగా సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ అంశం జిల్లాలో చర్చనీయాంశమైంది. డీడీ పై పలువురు జర్నలిస్టుల ఆరోపణల నేపథ్యంలో విచారణ వేగవంతమైంది. ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశానుసారం ఇన్‌చార్జి డీఆర్వో రికార్డులను సీజ్ చేసి ఇద్దరు సభ్యులతో విచారణకు టీంను ఏర్పాటు చేశారు. ఇందులో ఏవో శ్రీధర్, కలెక్టర్ సీసీ విజేందర్‌రెడ్డి ఉన్నారు. విచారణ వేగవంతం అవుతున్న క్రమంలో త్వరలోనే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. డీడీపై కొనసాగుతున్న విచారణ అన్ని ప్రభుత్వ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది. సమాచార శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మాజీద్ వ్యవహారంపైన విచారణ బృందం ఆరా తీస్తున్నట్లు సమాచారం. డిప్యుటేషన్‌పై హైదరాబాద్‌కు వెళ్లిన మాజీద్.. డీడీ అండదండలతో నిజామాబాద్‌లోనే విధులు నిర్వహిస్తున్నట్లుగా జీతం తీసుకోవడంపై విచారణ కొనసాగించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం. కార్యాలయంలో సిబ్బందితో విచారణ చేపట్టగా అధికారులు డీడీ విషయంలో చెప్పడానికి జంకుతున్నారు. విచారణ అనంతరం డీడీ ముర్తుజా పై చర్యలు తీసుకునే అవకాశం ఉందని కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి.

క్రికెట్ కిట్టు అందజేత

సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో 11 స్టార్ యువజన సంఘానికి టీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు బాజిరెడ్డి జగన్ క్రికెట్ కిట్టును బుధవారం అందజేశారు. ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు గడీల శ్రీ రాములు, ఎంపీటీసీ గొర్రె సంతోష్, యువకులు సురేశ్, రాజు, ప్రసాద్, వంశీ, హరీశ్, బాలకృష్ణ, కిట్టు, సాయి, రాము, లక్ష్మణ్, రాజు, పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి: మండలంలో మునిపల్లి గ్రామంలో బుధవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారిణి శిరీష, సర్పంచి బాయి సాయన్న, ఎంపీటీసీ బాయి లింబన్న, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ హుస్సేన్, ఉప సర్పంచి రమేశ్, గ్రామ కమిటీ సభ్యులు, పశువైద్య సిబ్బంది భూమయ్య, అశోక్, అరుణ్, రాజ్ కుమార్, బాబు, బాజన్న పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడిగా రాజేశ్వర్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: నిజామాబాద్ అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన గడా రాజేశ్వర్‌ను నియమించినట్లు డివిజన్ అధ్యక్షుడు నీరడి అనిల్‌కుమార్ తెలిపారు. గ్రామాల్లో అంబేద్కర్ యువజన అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇందల్వాయి: మండలంలోని మెగ్యా నాయక్ తండాలో సీసీ రోడ్డు పనులను సర్పంచి లావణ్య బుధవారం ప్రారంభించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్ నాయక్, ఎంపీటీసీలు అనుహుస్సేన్, శ్రీనివాస్, నాయకుడు దాసు, కాంట్రాక్టర్ గిరి పాల్గొన్నారు.

గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ఎక్స్‌టెన్షన్‌కు లైన్‌క్లియర్

- 8 గ్రామాలకు అందనున్న నీరు
- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చొరవతోనే
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : గత ప్రభుత్వాల అలసత్వంతో నియోజకవర్గంలోని గుత్ప ఎత్తిపోతల పథకానికి సమీపంలో ఉన్న 8 గ్రామాలకు సాగునీరు అందలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో వ్యవసాయరంగానికి పెద్ద పీట వేస్తూ ఎత్తిపోతల పథకాల విషయంలో అధిక ప్రాధాన్యతను ఇస్తోంది. ఆర్మూర్ నియోజకర్గం ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రజల, రైతుల అభిష్టం మేరకు ఎనిమిది గ్రామాలకు గుత్ప ఎత్తిపోతల పథకం నుంచి నీటిని అందించడమే లక్ష్యంగా పెట్టుకొని పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేశారు. ఇటీవల అంకాపూర్, అడవి మామిడిపల్లి, మానిక్‌బండార్, గుత్ప, రాంచంద్రపల్లి, వద్యాట్‌పల్లి, మచ్చర్లపల్లి, అమ్రాద్ గ్రామాలకు సాగునీటిని అందించడానికి గుత్ప ఎత్తిపోతల పథకాన్ని ఎక్స్‌టెన్షన్ చేయాలని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కల్వకుంట్ల కవితను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కలిసి వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్యే వినతి మేరకు 8 గ్రామాల్లోని చెరువులకు నీటిని అందించే విషయంలో సాధ్యాసాధ్యాలపై అధికారులతో పరిశీలన చేయించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ నుంచి గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ఎక్స్‌టెన్షన్ చేస్తూ జీవో జారీ చేసింది.

పెరగనున్న ఆయకట్టు

ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు పెరగనుంది. ఇప్పటి వరకు గుత్ప లిఫ్ట్ నుంచి ఆర్మూర్, బాల్కొండ, నందిపేట్, మాక్లూర్, వేల్పూర్, జక్రాన్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో 53 గ్రామాల్లో ఆయకట్టు ఉంది.

దీన్ని ఆర్మూర్ నియోజకవర్గంలోని 8 గ్రామాలకు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో ప్రజలు, రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం



గుత్ప లిఫ్ట్ నీటిని అందించాలని ఎన్నోసార్లు నాయకులను, అధికారులను కోరాం. కానీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాత్రమే మా గ్రామానికి లిఫ్ట్ నీటిని మంజూరు చేయించండు. గ్రామంలోని చెరువులోకి నీరు రావడంతో భూగర్భజలాలు పెరుగుతాయి. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి రైతులు, గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

-సిరిసిల్ల పుష్ప, అంకాపూర్, సర్పంచి

నీటి ఇబ్బందులు ఉండవద్దనే..



నియోజకవర్గంలోని 8 గ్రామాలకు గుత్ప నీటిని అందించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కల్వకుంట్ల కవితల దృష్టికి తీసుకెళ్లా. 8 గ్రామాలకు గుత్ప లిఫ్ట్‌ను ఎక్స్‌టెన్షన్ చేస్తూ జీవో వచ్చింది. ప్రధానంగా రైతులకు నీటి సమస్య ఉండవద్దనే ఎనిమిది గ్రామాలకు ఎక్స్‌టెన్షన్ జీవో విడుదల చేయించా.

-ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆర్మూర్

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



ర్యాలీ నిర్వహిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

వినాయక్‌నగర్ : డప్పు, చెప్పులు కుట్టుకునే వారికి రూ. 2000 పింఛన్ ఇవ్వాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎర్రం రాంచందర్ అన్నారు. నగరంలోని ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు న్యాయం చేసేలా ప్రభుత్వం తొడ్పాలని కోరారు. అన్ని కులాలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని, అదే విధంగా పింఛన్లు అందించి ఆదుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్, జిల్లా అధ్యక్షుడు డప్పుల చంద్రయ్య, జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, యువసేన అధ్యక్షుడు ఓములు సురేశ్, పట్టణ కార్యదర్శి సుధాకర్, అధికార ప్రతినిధి మందారాపు రాములు, శ్రీనివాస్, గంగాధర్, రవి, సరిత, పుష్ప, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

7న వధూవరుల పరిచయ వేదిక

వినాయక్‌నగర్ : పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న నగరంలోని విజయలక్ష్మి గార్డెన్‌లో ఉదయం 11గంటలకు వధూవరుల పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాక గంగాధర్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. పద్మశాలీ సంఘం సభ్యులు, బంధుమిత్రులు ప్రతి ఇంట్లో పెళ్లి వయస్సుకు వచ్చిన అమ్మాయి, అబ్బాయిల పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, భోజన వసతి కల్పిస్తామన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెన్న రవికుమార్, సంయుక్త కార్యదర్శి గణేశ్, ఉపాధ్యక్షులు రాజన్న, అబ్బన్న, ప్రచార కార్యదర్శి భూమయ్య, వధూవరుల పరిచయ వేదిక సమన్వకర్త శ్రేల్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో శుద్ధి పూజలు



పూజలు చేస్తున్న వేదపండితులు

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని ఉప్లూర్‌లో బాల రాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శుద్ధి పూజలు నిర్వహించారు. ఈ నెల 1న కమ్మర్‌పల్లికి చెందిన బాలుడు మణికంఠ ప్రదక్షిణలు చేస్తుండగా కొబ్బరి చెట్టు విరిగి పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అప్పటి నుంచి ఆలయ ద్వారాలు మూసి ఉంచారు. బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో వీడీసీ ఆధ్వర్యంలో శుద్ధి పూజలు చేశారు. బాలుడి మృతి నేపథ్యంలో ఆలయంలో ఉన్న పలు చెట్లను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు తొలగించారు.

మినీ వాటర్‌ట్యాంక్ ప్రారంభం

ఏర్గట్ల : మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలోని నాగేంద్ర కాలనీలో సరసం గంగారెడ్డి చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంక్‌ను ట్రస్టు సభ్యులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సభ్యులు డా.రాజేశ్వర్,ఎస్ చిన్నారెడ్డి మాట్లాడుతూ..నిరుపేదలకు తమవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ట్రస్టు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏలేటి నారాయణ రెడ్డి, రమేశ్, జీవన్, గంగారాం, గంగాధర్, ఉప సర్పంచి చిన్నారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల అదుపు

ముప్కాల్ : నూతనంగా ఏర్పాటైన ముప్కాల్ మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్సై విజయ్ నారాయణ్ సూచించారు. మండల కేంద్రంలో బుధవారం వీడీసీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రస్తుత పరిస్థితుల్లో నేరాలు అదుపులో ఉంటాయన్నారు. సర్పంచి ముస్కు భూమేశ్వర్, ఉప సర్పంచ్ కట్ట మహేశ్, ఎంపీటీసీ సభ్యులు పెంటు గంగాధర్, చిల్క గోపాల్, మొహినోద్దీన్, శ్రీకాంత్ యాదవ్, వీడీసీసభ్యులు పాల్గొన్నారు.

రోటరీ సభ్యత్వ సదస్సులో శ్రీనివాస్‌రావు



కేక్ కట్‌చేస్తున్న గవర్నర్ అబ్రహం, పాల్గొన్న రొటేరియన్‌లు

నిజామాబాద్ స్పోర్ట్స్ : రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 3150 జిల్లా పరిధిలోని వివిధ క్లబ్‌లకు నిర్వహించిన సభ్యత్వ పెంపుదల సదస్సుకు జిల్లాకు చెందిన రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ రావు హజరయ్యారు. 3150 రోటరీ క్లబ్ పరిధిలోని వంద క్లబ్‌ల సదస్సులో జిల్లా నుంచి శ్రీనివాస్ రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ ఓ ప్రముఖ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రీజనల్ మెంబర్ షిప్ రిటెన్షన్ చైర్మన్ హోదాలో శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. గవర్నర్ జాముల్లముడి అబ్రహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సభ్యత్వం పెంపొందించేందుకు చేయాల్సిన ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు 3150 క్లబ్‌లో 3587 సభ్యులు ఉన్నారని భవిష్యత్తులో అందరు కలిసి ప్రజోపకరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో జరుగనున్న రోటరీ సభ్యుల సమ్మేళనం విషయంపై ఆయన చర్చించారు. అనంతరం 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిజామాబాద్ రోటరీ క్లబ్ నుంచి మెంబర్ షిప్ రిటెన్షన్ చైర్మన్ హోదాలో శ్రీనివాస్‌రావు హాజరు కావడంపై క్లబ్ అధ్యక్ష కార్యదర్శి జితేంద్ర మలాని, బాస ప్రకాశ్‌తో పాటు క్లబ్ సభ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

డీఎంఈని కలిసిన కాంట్రాక్ట్ ఉద్యోగులు



డీఎంఈకి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

ఖలీల్‌వాడీ: ప్రభుత్వ జిల్లా జనరల్ దవాఖాన, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ డీఎంఈ డాక్టర్ రమేశ్‌రెడ్డిని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం కలిసారు. ఈసందర్భంగా వారు డీఎంఈతో మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సమాన వేతనం ఇవ్వడంలేదని, పీఎఫ్ సొమ్మును జమ చేయడం లేదని పేర్కొంటూ డీఎంఈకి వినతి పత్రం అందజేసినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. దీంతో డీఎంఈ స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, జిల్లా అధ్యక్షుడు పద్మావతి, ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, కవిత, లక్ష్మీబాయి ఉన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు పూర్తి



లాంగ్‌జంప్‌లో చేస్తున్న క్రీడాకారుడు

నిజామాబాద్ స్పోర్ట్స్ : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. సంఘం కార్యదర్శి డి. సాయిలు సూచనల మేరకు నిర్వహణ కార్యదర్శి యు. రాజాగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నాగారంలోని రాజారాం స్టేడియంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఇందులో భాగంగా అండర్ 10 విభాగంలో 60 మీటర్లు, 200 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో ఎంపికలు నిర్వహించగా అండర్ 12 విభాగంలో 80, 300, 600 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్, అండర్ 14 విభాగంలో 100, 400, 800 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్ అంశాల్లో బాలబాలికలకు వేర్వురుగా ఎంపికలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 84 మంది క్రీడాకారులు పాల్గొనగా ఈ మూడు వయో పరిమితుల విభాగంలో 25 మంది బాలబాలికలను ఎంపిక చేసి ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయిపోటీలకు పంపుతామన్నారు. ఎంపికైన వారి తుది జాబితాను అనంతరం ప్రకటిస్తామని సంఘం కార్యదర్శి పేర్కొన్నారు. రాజాగౌడ్, రాజు, స్రవంతి, గోపి ఎంపికల నిర్ణేతలుగా వ్యవహరించారు.

రోలర్ స్కేటింగ్‌లో ఆశిష్‌కు పతకాలు



ఆశిష్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

నిజామాబాద్ స్పోర్ట్స్: తెలంగాణ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్‌లో జిల్లాకు చెందిన దేవినేని ఆశిష్ మూడు పతకాలు సొంతం చేసుకున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 8 నుంచి 12 ఏళ్ల లోపు విభాగంలో విజయ్ హైస్కూల్‌లో చదువుతున్న ఆశిష్ జిల్లా తరపున ప్రాతినిథ్యం వహించాడు. ఇందులో పాల్గొన్న పలు అంశాల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించడం విశేషం. అంతే కాకుండా ఈ నెల 24 నుంచి 26 వరకు చెన్నైలో నిర్వహించనున్న జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ్ విద్యాసంస్థ కార్యదర్శి డాక్టర్ అమృతలత, కరస్పాండెంట్లు వి. ప్రభాదేవి, టి. వసంత, ప్రిన్సిపాల్ సుజాత ఆశిష్‌ను అభినందించారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ



శనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు నవీన్‌కుమార్, సతీశ్

కోటగిరి: రైతులు విత్తనాలను ముందుగా విత్తనశుద్ధి చేసుకుంటే తెగుళ్లను నివారించవచ్చని నిజామాబాద్ ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని హెగ్డోలి గ్రామ శివారులో రైతులు సాగు చేసిన శనగ, మొక్కజొన్న పంటలను భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, నూనె గింజల పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సతీశ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శనగ పంటను పరిశీలించి ప్రస్తుతం పలు చోట్ల శనగ పంటకు ఎండుతెగుళ్లు సోకిందని దీని నివారణకు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా శనగ విత్తనాలు విత్తక ముందే విత్తనశుద్ధి తప్పని సరిగా చేసుకోవాలని దీనికి తోడు పశువుల పేడతో పాటు ట్రైకోడెర్మవిరిడి అనే పొడి మందును చల్లుకోవాలన్నారు. ఇలా చేస్తే పంటకు ఎండు తెగుళ్లు సోకే అవకాశం ఉండదన్నారు. ఆయన వెంట రైతులు అర్జున్, తేజరావు, రాజశేఖర్, నవీన్, శివ ఉన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

నవీపేట: ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని ఇరిగేషన్ ఎస్ఈ గంగాధర్ కోరారు. మండలంలో నాళేశ్వర్ ఇసుక క్వారీని ఈఈ మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచి మగ్గారి నర్సింగ్ రావుతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అభివృద్ధి పనులకు ఇసుక రవాణా చేసేందుకు అనుమతులు ఇచ్చిందని కావున గ్రామస్తులు అడ్డుకోవద్దని సూచించారు. ఇసుక రవాణాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ఈఈ మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటీ ఈఈ వెంకట్‌రమణరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

వినాయక్‌నగర్: తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి శాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం క్యాలెండర్‌ను మంత్రి నాయిని నర్సింహారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్యాంరావు, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి అజార్, వినయ్, ఎస్‌కే మసూద్, జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, సత్యం, మహేశ్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం





మోర్తాడ్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం విద్యుత్తు ఉద్యోగులు, రైతునాయకులు


మోర్తాడ్: మండల కేంద్రంలోని విద్యుత్తుశాఖ కార్యాలయం ఎదుట ఏడీఈ అశోక్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. విద్యుత్తు ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ అశోక్ మా ట్లాడుతూ.. తెలంగాణ రా ష్ట్రంలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు అమలు చేసి అందరి మన్నలను పొందారని అన్నారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో..

మోర్తాడ్ మండలంలోని రైతు సమన్వయకమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చిత్ర పటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ పర్సదేవన్న మాట్లాడుతూ.. వ్యవసాయానికి నిరంతర విద్యుత్తును అందించిన సీఎం కేసీఆర్‌కు, తెలంగాణ ప్రభుత్వానికి రైతాంగం తరపున రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏలియా, చిన్నరాజేశ్వర్, జేసీ గంగారెడ్డి, చొక్కాయి గంగారెడ్డి, గంగన్న, లింబన్న, భూమన్న, అన్ని గ్రామాల రైతు సమన్వయ సమితి కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి





టీఆర్ఎస్‌లో చేరిన గంగాసరం, మెట్‌పల్లి గ్రామస్తులకు కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నందిపేట్ రూరల్: అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల ఆకర్షనతోనే గ్రామాల్లోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నందిపేట్ మండలం గంగాసరం గ్రామానికి చెందిన టీడీపీ మండల నాయకుడు మహిపాల్‌తో సహా 15 మంది నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బుధవారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని అన్నారు. సుదర్శన్, సాయన్న, భూషణ్‌రెడ్డి, సిర్‌పూర్ సుభాశ్, జీవనన్న యువసేన నాయకుడు లక్కంపల్లి మహిందర్, నాయకులు ఉన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన మెట్‌పల్లి గ్రామస్తులు

మాక్లూర్: మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాస్త ప్రభాకర్, చింతల మోహన్, పులిమింటి గంగారాం, జీవనన్న యువసేన నియోజక వర్గ ఇన్‌చార్జి మహేందర్, మండల అధ్యక్షుడు గోపు రంజిత్, లక్ష్మణ్, పోశెట్టి, నర్సింగ్‌రావు, పల్లెన్న, సురేష్, గణేశ్ ఉన్నారు.

తిరుమల రావు కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ రావు

నిజామాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ: ఫీజుల నియంత్రణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రొఫెసర్ తిరుమల రావు కమిటీని వేసి నియంత్రణకు చర్యలు తీసుకుంటుంటే దానిని కొందరు రాద్ధాంతం చేయడం తగదని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రస్మా జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ తిరుమల రావు సిఫారసు చేసిన విధంగా 10 శాతం ఫీజులను పెంచుకునే వీలు లేదని అన్నారు. లాభాపేక్ష లేకుండా పాఠశాలలు నడిపేది కొన్ని గ్రామీణ ప్రాంతాల పాఠశాలల నిర్వాహకులే అని అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి 15 నుంచి 20 శాతం పెంచుకునే వీలును కల్పించాలని కోరారు. ఎందుకంటే కార్పొరేట్ సెక్టార్ విద్యాసంస్థలకు 10 శాతం పెంచుకుంటే సరిపోతుందని కానీ చిన్నయాజమాన్యాల పాఠశాలలకు అవి సరిపోవని అన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, వికరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని పాఠశాలల స్థితిగతులు విద్యాబోధన కాకుండా జిల్లా గ్రామీణ స్థాయి పాఠశాలల్లో జరుగుతున్న విద్యా బోధన ఫీజుల స్ట్రక్చర్ ఆధారంగా కొత్త సిఫారసులు చేస్తే బాగుంటుందని అన్నారు. ఇప్పటి వరకు ప్రొఫెసర్ తిరుమల రావు కమిటీ 50 దఫాలుగా చర్చలు జరిపి నివేదిక ఇచ్చినా దాని ప్రకారం లాభాలు తీసుకునే పరిస్థితి లేదని అన్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జయసింహ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజుల విషయంలో ఇంటర్నేషనల్, కార్పొరేట్ స్కూళ్ల స్థాయిలో చిన్న పాఠశాలలు పోటీపడలేవని అన్నారు. వాటిని ప్రాతిపదికగా తీసుకుని ఫీజులు పెంచితే లాభపడేది వారే కానీ ఇతరులు కాదని అన్నారు. పెరిగిన నిర్వహణ బాధ్యతలను పరిగణలోకి తీసుకుని 15 శాతం వరకు ఫీజులను పెంచుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. ఆచార్య తిరుమల రావు కమిటీ ప్రైవేట్ యాజమాన్యాలతో కుమ్మక్కు అయిందనడం అసత్య ప్రచారమని అన్నారు. వాటిని ట్రస్మా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరాజు, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహారావు. అనుమల క్రాంతి, జిల్లా కోశాధికారి నిత్యానంద్, ధర్మరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి శేఖర్ రావు

పురాతన నాణేల ప్రదర్శన



భీమ్‌గల్ : మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం పురాతన నాణేల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 1947 నుంచి 2017 వరకు చెలామణిలో ఉన్న నాణేలతో పాటు నోట్లను ప్రదర్శించారు. అర్థశాస్త్రంలో ఉన్న ద్రవ్యం, బ్యాంకింగ్ ద్రవ్యోల్బణం పాఠ్యాంశంలో భాగంగా ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లింబాద్రి, అశోక్, స్వప్న, బాల్‌రాజ్, తిరుపతి, జ్ఞానేశ్వర్, మధు, గౌతమి, గోదావరి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చిత్రలేఖన పోటీలు నిర్వహించాలి

నిజామాబాద్ అర్బన్,నమస్తే తెలంగాణ : జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఈ నెల 4 నుంచి 10 వరకు చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేశ్ తెలిపారు. 'నీటిని జాగ్రత్తగా వాడండి- భావితరాలను రక్షించండి' అనే అంశంపై 6,7,8 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు రెండు గంటల వ్యవధిలో చిత్రలేఖన పోటీలను నిర్వహించి వాటిని సహాయ ప్రాంతీయ సంచాలకులు, కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలవనరుల మంత్రిత్వ శాఖ, సౌత్ రీజియన్, పోస్ట్ బండ్లగూడ, హైదరాబాద్ 50068కు 11 వరకు పంపాలని కోరారు. చిత్రలేఖన పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఆధార్ తప్పనిసరి ఉండాలని, ఎ3, ఎ4 సైజ్ పేపర్లపై రంగు పెన్సిళ్లు, వాటర్ కలర్స్‌ను ఉపయోగించాలని డీఈవో కోరారు. చిత్రం వేసిన పేపర్ వెనుక భాగంలో విద్యార్థి పేరు, రూల్ నంబర్, తరగతి, పాఠశాల పేర్లు, తల్లిదండ్రుల పేర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని పేరు, జిల్లా పేరు రాసి వాటిని పైన తెలిపిన అడ్రస్‌కు పోస్ట్ చేయాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమాచారం కోసం www.cgwb.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఒకేసారి ఉండాలి

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఒకేసారి ఉండాలని, ప్రైవేటులో ప్రత్యేక అడ్మిషన్ల నిర్ణయం రద్దు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్, జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు కోరారు. వచ్చే విద్యా సంవత్సరానికి (2018-19) రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలలు జనవరి 3నుంచి ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించుకోవచ్చునని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక వైపు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియను మే, జూన్ మాసాల్లో ప్రారంభిస్తూ మరోవైపు ప్రైవేటు విద్యా సంస్థలకు మాత్రం జనవరి మాసం నుంచే అడ్మిషన్లకు అనుమతి ఇస్తే, ప్రధానంగా నర్సరీ, ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, ఒకటవ తరగతి ప్రవేశాలు ప్రారంభిస్తే విద్యార్థులంతా ప్రైవేట్ బాటపట్టే అవకాశం ఉందన్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి వాటి ఉనికి ప్రశ్నార్థకంగా అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రైవేటులో ప్రత్యేక అడ్మిషన్ల నిర్ణయం రద్దు చేయాలని కోరారు.

వృద్ధురాలి నేత్రదానం



నవీపేట : మండలంలోని మట్టయ్యఫారం గ్రామానికి చెందిన వాకల పూడి బామమణి(86) నేత్రాలను దానం చేసినట్లు లయన్స్‌క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ సూర్యనారాయణ బుధవారం తెలిపారు. ఈ నెల 3న బామమణి సొంత గ్రామంలో మృతి చెందడంతో కుమారులు కృష్ణరావు, సూర్యరావు, కాశి విశ్వేశ్వర్‌రావుల కోరిక మేరకు లయన్స్‌క్లబ్‌కు దానం చేసినట్లు చెప్పారు. ఈ నేత్రాలను అంధులకు బహూకరించడం జరుగుతుందని సూర్యనారాయణ తెలిపారు. నేత్రదానం అనంతరం అంత్యక్రియలను నిర్వహించారని అన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



కోటగిరి : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో నరేశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎత్తొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టిక, ఉపాధ్యాయుల రిజిష్టరును పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు నగేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం రుచి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారాజు, శానం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణ విద్యను అభ్యసించాలి



మార్షల్ ఆర్ట్స్‌ను ప్రదర్శిస్తున్న షీ టీం సభ్యులు



పాఠశాలను పరిశీలిస్తున్న డీఈవో రాజేశ్

ఆర్మూర్ రూరల్ : నేటి సమాజంలో మహిళలకు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని డీఈవో నాంపల్లి రాజేశ్ అన్నారు. మండలంలోని పెర్కిట్ కేజీబీవీ పాఠశాలలో తెలంగాణ షీటీం ఆధ్వర్యంలో బుధవారం ఎంపిక చేసిన విద్యార్థినిలకు, పీఈటీలకు మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ తరగతులను ప్రారంభించారు. డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ విద్యను నేర్చుకోవడంతో మహిళలు దాడులను ప్రతిఘటించి తనను తాను రక్షించుకోవాలని అన్నారు. జిల్లాలోని 25 కేజీబీవీల నుంచి నలుగురు చొప్పున ఎంపిక చేసిన విద్యార్థినులకు, పీఈటీలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మూడురోజుల పాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్, వైస్ చైర్మన్ లింగాగౌడ్, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి స్వర్ణలత, ఎంఈవో రాజగంగారాం, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి గంగామణి పాల్గొన్నారు.

అవాసేతర పని ప్రాంత పాఠశాల ప్రారంభం

ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో బుధవారం అవాసేతర పని ప్రాంత పాఠశాలలను డీఈవో నాంపల్లి రాజేశ్ ప్రారంభించారు. గ్రామ పరిధిలో ఉన్న ఇటుక బట్టీల్లో పనిచేసే 72 మంది కార్మికుల పిల్లల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఈవో పాఠశాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యాసంవత్సరం ముగింపు వరకు పాఠశాల నిరంతరంగా కొనసాగేలా చూడాలని ఎంఈవోను ఆదేశించారు. అనంతరం పిల్లలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, పలకలు, పెన్నులు, నోటుపుస్తాకలను అందజేశారు. కార్యక్రమంలో జీసీడీవో స్వర్ణలత, సర్పంచి మెట్టు నరేశ్, ఎంఈవో రాజగంగారాం, ఇస్సాపల్లి, రాంపూర్ పీఎస్‌హెచ్‌ఎంలు లక్ష్మారెడ్డి రాజ్‌కుమార్, ఇటుక బట్టీ నిర్వాహకులు పాల్గొన్నారు.

6న ఓడీఎఫ్ పరిశీలనకు కేంద్ర బృందం రాక

నిజామాబాద్ అర్బన్,నమస్తే తెలంగాణ : నిజామాబాద్ నగరం వంద శాతం బహిరంగ మల మూత్ర విసర్జన అమలు అవుతుందా లేదా అని పరిశీలించడానికి కేంద్ర బృందం ఈనెల 6న జిల్లా కేంద్రానికి రానుంది. ఓడీఎఫ్ జిల్లాగా చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీవ్ర కృషి చేస్తోంది. ఇప్పటికే నిజామాబాద్ కార్పొరేషన్ నగరాన్ని వంద శాతం ఓడీఎఫ్ నగరంగా ప్రకటించేందుకు ప్రాథమికంగా ప్రకటన జారీ కూడా చేసింది. స్వచ్ఛభారత్-స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో నగరం లో బహిరంగ మలమూత్ర విసర్జన జరుగకుం డా చూసేందుకు నగరంలో కార్పొరేషన్ వ్యయ ప్రయాసాలకు ఓర్చింది. నగరంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 3,11,132 మంది నివాసిస్తున్నారు. నగరంలో 67,226 ఇండ్లు ఉన్నాయి. నగరంలో 83 స్లమ్ ఏరియాలు ఉండగా 30,728 మంది నివశిస్తున్నారు. నగరంలో 15 పబ్లిక్ టాయిలెట్లు ఉండగా ఇటీవల వరకు నగరంలో 2,222 ఐహెచ్‌ఎల్ పథకం కింద టాయిలెట్ల నిర్మాణం జరిగింది. గత సెప్టెంబర్ మాసంలోనే కార్పొరేషన్ యంత్రాంగం నగరాను ఓడీఎఫ్ ప్రకటనకు తీవ్ర కసరత్తు చేసింది. నగరంలోని అన్ని ఏరియాల్లో బహిరంగ మల మూత్ర విసర్జన జరుగకుండా చర్యలు తీసుకుంటుంది. ఇటీవల కాలంలో నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కింద కార్యక్రమంలో నగరంలో ఓడీఎఫ్ కోసం పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. బహిరంగ మలమూత్ర విసర్జన జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా విధించింది. నగరంలో గత కొన్ని రోజులుగా సొంత ఇండ్లు లేకుండా గుడిసెల్లో ఉండే వారిని గుర్తించి వారికి సలహాలు సూచనలు చేశారు. తర్వాత కాలంలో బహిరంగ మలమూత్ర విసర్జన చేసే వారికి పూలదండలు వేసి రూ.వంద వరకు జరిమానా విధించారు.

ముఖ్యంగా ధర్మపురి హిల్స్, బీడీ వర్కర్స్ కాలనీ, కోజా కాలనీ, హమ్మీ కాలనీ, నిజాం కాలని, ఆటో నగర్, పూలాంగ్, ఎరుకల వాడ(అశోక్ నగర్), దుబ్బ, గౌతంనగర్ ప్రాంతాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదు చేశారు. నగరం గుండా వెళ్తున్న రైల్వే ట్రాక్ వెంట బహిరంగ మలవిసర్జన ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించి అక్కడ నిఘా పెటి జరిమానాతో కంట్రోల్ చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సర్వే ముందు జరుగుతుందని అనుకునే తరుణంలో ఓడీఎఫ్‌పై కేంద్ర బృందం ముందుగా వస్తుండడంతో నగర ఆరోగ్య వైద్యాశాఖాధికారులు అప్రమత్తమయ్యారు. వంద శాతం బహిరంగ మలమూత్ర విసర్జన జరుగకుండా చర్యలు చేపట్టారు. నగరంలో కేంద్ర బృందం పది వరకు పర్యటించి నివేదికను కేంద్రానికి ఇవ్వనుంది. అక్కడ నుంచి వచ్చే రిపోర్ట్ ఆధారంగా కేంద్రం నగర కార్పొరేషన్‌ను వంద శాతం సక్సెస్‌గా ఉన్న నగర పాలక సంస్థగా ప్రకటించే అవకాశం ఉంది.

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు అండర్-17 టెన్నిస్ వాలీబాల్, రోల్‌బాల్‌లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అండర్-17 టెన్నిస్ వాలీబాల్‌లో జాతీయ స్థాయి తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా దొండి ఆకాంక్ష, అలాగే మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్-17 రోల్‌బాల్ బాలికల విభాగంలో కరణ్‌సాయి, వినీలలు పాల్గొని ప్రతిభ కనబర్చారని అన్నారు. జాతీయ స్థాయి సీనియర్ బాల్‌బాడ్మింటన్‌కు రూపికరెడ్డి ఎన్నికైందని, ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు హర్యానాలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత హాజరై క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి తెలంగాణ రాష్ట్రం కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం


బాధితులకు వరం సీఎంఆర్‌ఎఫ్



చెక్కును అందజేస్తున్న మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమార్

బోధన్ రూరల్ : సీఎంఆర్‌ఎఫ్ బాధితులకు వరం లాంటిదని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమార్ అన్నారు. బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామానికి చెందిన మారం వెంకటేశ్వర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరైంది. ఈ చెక్కును బుధవారం టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమార్ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ బాధిత కుటుంబాలకు వరంగా మారిందన్నారు. సమస్యను బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యే షకీల్‌కు విన్నవించడంతో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.54 వేలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే షకీల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖాజాపూర్‌లో భీమ్‌రావుకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.60 వేలు, పెంట కుర్దులో వెంకటేశ్వర్‌కు రూ.16 వేలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ పెగడాపల్లిలో గ్రామ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, చిన్నమావంది సర్పంచి, ఏఎంసీ డైరెక్టర్ బదురి రాజు, రామయ్య, పాషా, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, ఖాజాపూర్‌లో సర్పంచి భగీరథబాయి, గంగాధర్ ఉన్నారు.

బాధితుడికి చెక్కు అందజేత



తాడ్‌బిలోలిలో చెక్కును అందజేస్తున్న దృశ్యం

రెంజల్ : మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనే వ్యక్తికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం అందజేసినట్లు సర్పంచి తెలంగాణ శంకర్ తెలిపారు. అనారోగ్యంతో బాధ పడుతున్న గురడి లక్ష్మారెడ్డి చికిత్స కోసం ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ సహాయ నిధి కింద మంజూరైన రూ 30వేల చెక్కును బాధితుడికి అందజేసినట్లు సర్పంచి తెలిపారు. ఆయన వెంట తాడ్‌బిలోలి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మౌలానా, ఉప సర్పంచి అన్వర్, టీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగరెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి

- జిల్లా వైద్యాధికారి వెంకట్
- పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం

నందిపేట్ : ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి వెంకట్ అన్నారు. నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో నందిపేట్, డొంకేశ్వర్ పీహెచ్‌సీల వైద్య సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని రకాల వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, పుట్టిన బిడ్డలకు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుతూ, తల్లి-బిడ్డల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా వైద్య సిబ్బంది వ్యవహరించాలని, వైద్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నందిపేట్ పీహెచ్‌సీలో రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి సక్రమంగా విధులు నిర్వహించని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వైద్యాధికారి దివ్య, వైద్యులు ఆనంద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రెంజల్ పీహెచ్‌సీ తనిఖీ

రెంజల్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి వెంకట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణీలు, పుట్టిన బిడ్డ నుంచి 18 సంవత్సరాల పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమయ పాలన పాటించని సిబ్బంది పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. నెలవారీగా జరిగే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల్లో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సరిగ్గా పని చేయని సిబ్బందిపై మండి పడ్డారు. ఆయన వెంట మండల వైద్యాధికారి మధుసూదన్, హెచ్ఈవో రమణ, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థినికి వైద్యం చేసిన జిల్లా వైద్యాధికారి

భవనంపై నుంచి దూకిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని శ్వేతను వైద్యం కోసం రెంజల్ పీహెచ్‌సీకి తీసుకురాగా జిల్లా వైద్యాధికారి వెంకట్ దగ్గరుండి వైద్యం చేయించారు. విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా ప్రభుత్వ దవాఖానకు పంపించారు.



నందిపేటలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకట్



ఎడపల్లిలో వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఎంహెచ్‌వో

వైద్య సిబ్బందిపై ఆగ్రహం

ఎడపల్లి : ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిపై బుధవారం జిల్లా వైద్యాధికారి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరుపై మండి పడ్డారు. మార్పు కార్యక్రమంలో భాగంగా దవాఖానలో ఏర్పాటు చేయాల్సిన మదర్ రిజిస్ట్రేషన్ బోర్డు లేకపోవడంతో సూపర్‌వైజర్ రాములుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాములు నిర్లక్ష్య వైఖరిపై మండిపడుతూ సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అంతకుముందు డీఎంఅండ్ హెచ్‌వో జానకంపేట్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్ఎంలు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. సబ్ సెంటర్లలో అందుబాటులో లేని ఏఎన్ఎంలకు ఆయన మెమోలు జారీ చేశారు. గ్రామాల్లో పని చేసే వైద్య సిబ్బంది నిత్యం ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కల్యాణి, ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.

రైతులు@3,18,940

- వ్యవసాయ భూమి @ 5,75,589 ఎకరాలు
- రికార్డుల ప్రక్షాళనలో తేలిన లెక్క
- ప్రభుత్వానికి చేరిన నివేదిక

నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి : వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం రైతే రాజుగా చేసేలా వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది. ఈ క్రమంలోనే దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.4వేల చొప్పున రెండు పంటలకు రూ.8 వేలు అందించే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టనుంది. అంతకు ముందు దశాబ్దాలుగా లెక్కా పత్రం లేకుండా ఉన్న భూ రికార్డుల ప్రక్షాళనను తలకెత్తుకుంది. దీన్ని జిల్లా యంత్రాంగం నిర్విఘ్నంగా పూర్తి చేసింది. పాలకు పాలు.. నీళ్లకు నీళ్లుగా రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేసింది. ఎంతో కీలకమైన సమాచారం భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా రికార్డులను భద్రపరిచారు. ప్రభుత్వం ఈ ఏడాది మే నుంచి అందించే ఎకరాకు రూ.4వేలు పథకంలో భాగంగా అర్హులైన, వ్యవసాయం చేసుకునే రైతులకు సంబంధించిన కీలక సమాచారం ప్రభుత్వానికి చేరింది. ఈ మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వానికి నివేదికను పంపింది. జిల్లాలో 3,18,940 మంది రైతులు ఉండగా 5,75,589 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ రికార్డులన్నీ క్లియర్‌గా ఉన్నాయి. 68.79శాతంగా వ్యవసాయ భూములు జిల్లాలో ఉన్నాయి. వ్యవసాయేతర భూములు 30,793 ఎకరాలు ఉన్నట్లుగా లెక్కలు తేల్చారు. 3.68శాతంగా ఈ భూములు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 7,96,199 సర్వే నంబర్లు ఉన్నాయి. వెరిఫికేషన్ ప్రక్రియ 101శాతం పూర్తయింది.

నిలకడగా ఎస్సారెస్పీ నీటిమట్టం

మెండోరా : మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటి విడుదల నిలిపివేయడంతో నీటిమట్టం నిలకడగా ఉందని ఏఈఈ మహేందర్ తెలిపారు. లక్ష్మి కాలువకు 250, కాకతీయ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు 90.313 టీఎంసీలు కాగా బుధవారం సాయంత్రానికి 1076.00 అడుగులు 42.20 2 టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు.

నేడు స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలన బృందం రాక

ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలించేందుకు కేంద్ర బృందం గురువారం పర్యటించనుంది. రాష్ట్రంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018కి ఎంపిక చేసిన 41 పురపాలక సంఘాల్లో ఆర్మూర్ కూడా ఉంది. మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధులను శుభ్రం చేయడం, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, బహిరంగ మల విసర్జన లేకుండా చూడడం, ఉద్యానవనాల నిర్వహణ, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, కంపోస్టు ఎరువు తయారీ, నీటి సరఫరా స్వచ్ఛ భారత్ సహా మొత్తం 37 అంశాలను ప్రాతిపదికగా తీసుకొని మార్కులను వేస్తారు. వీటి ఆధారంగా ర్యాంకులను ప్రకటిస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలనకు వస్తున్న బృందం ప్రతినిధులు తొలిరోజు పర్యటనలో ఆర్మూర్‌ను ఎంచుకున్నారు.

రెండు రోజుల్లో డీజీపీ మహేందర్‌రెడ్డి రాక

నిజామాబాద్ క్రైం : తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులైన మహేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. మరో రెండు రోజుల్లో నిజామాబాద్ జిల్లాలో ఆయన పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా మాడల్ పోలీస్‌స్టేషన్లను పరిశీలించనున్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నాల్గో టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో మాడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం పనులు పూర్తి చేశారు. మాడల్ పోలీస్ స్టేషన్ పరిశీలన అనంతరం డీజీపీ కమిషనరేట్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న డీసీపీలు, ఏసీపీలు, ఇతర సిబ్బందితో సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. సమావేశంలో జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన నేరాలపై వివరాలు సేకరించనున్నారు. అనంతరం కేసుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, సిబ్బంది కొరత, ఇతర అవసరాలను తెలుసుకోనున్నారు.

అనంతరం ఆయన క్రైం రేటును తగ్గించేందుకు తీసుకోవాల్సిన పలు సూచనలు అందించనున్నారు. ఇందులో భాగంగా బుధవారం మాడల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో నగర సీఐ అల్లం సుభాష్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత పోలీస్ సిబ్బందితో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.